
# ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY 7



కృష్ణా జిల్లా వార్తలు

గురువారం 2 అక్టోబరు 2025




## సూపర్‌సిక్స్‌ను సూపర్‌హిట్ చేశాం

● మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ బాలశౌరి

10లో

నేటి అలంకారం
శ్రీరాజరాజేశ్వరీదేవి



# అరుణకీలాద్రి

## ఇంద్రకీలాద్రికి భారీగా తరలివచ్చిన భవానీలు

- ఎరుపెక్కిన దుర్గమ్మ ఆలయ పరిసరాలు
- కాలినడకన వస్తున్న భవానీలే అధికం
- దర్శనానంతరం ఇరుముడుల సమర్పణ
- ఉత్సవాల్లో కొనసాగుతున్న రద్దీ



కృష్ణవేణి ఘాట్‌లో భవానీలు, భక్తుల రద్దీ



మహిషాసురమర్దినిగా దుర్గమ్మ



అమ్మవారి హారతి అందుకుంటున్న భక్తులు

**విజయవాడ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) :** ఇంద్రకీలాద్రి ఎరుపెక్కుతోంది. క్యూల నిండా సాధారణ భక్తులతో పాటు భవానీలు కనిపిస్తున్నారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం దుర్గమ్మ మహిషాసురమర్దినీ అలంకారంలో దర్శనమివ్వగా, రెండు తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. రాత్రి 7.30 గంటల సమయానికి 80,500 మంది అమ్మవారిని దర్శించున్నారు. దర్శనానికి 2 గంటల సమయం పట్టింది. 30,200 మంది అన్నప్రసాదాన్ని స్వీకరించారు. మూల నక్షత్రం రోజు మాదిరిగానే భక్తులను వీఎంసీ ఎదురుగా ఏర్పాటుచేసిన హోల్డింగ్ పాయింట్‌లోని కంపార్టుమెంట్ల నుంచి దర్శనానికి పంపుతున్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి భవానీల రాక పెరిగింది. దసరా ఉత్సవాల్లో దీక్షలు చేపట్టిన భక్తులు విజయదశమి రోజున విరమణ చేస్తారు. దీంతో వివిధ ప్రాంతాల నుంచి భవానీలు విజయవాడకు చేరుకుంటున్నారు. కాగా, తిరుమల తిరుపతి దేవస్థానం తరఫున అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించారు. మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు భవానీమాలలో అమ్మవారిని దర్శించుకున్నారు. గురువారం భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉండటంతో వీఐపీ దర్శనాలను క్రమబద్ధీకరించాలని అధికారులు భావిస్తున్నారు.

# వరద.. వణుకు

ఎగువ నుంచి వస్తున్న వరద నీటితో కృష్ణమ్మ నిండుగా ప్రవహిస్తోంది. విజయవాడ- అవనిగడ్డ కరకట్టను తాకుతూ కడలివైపు పరుగులు తీస్తోంది. వరద మరింత పెరిగితే కరకట్ట రోడ్డుపైకి నీరు చేరే ప్రమాదం పొంచి ఉంది. రాకపోకలు నిలిచిపోవడంతో పాటు బలహీనంగా ఉన్న చోట కట్టకు గండ్లు పడే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే పంట పొలాలు నీట మునగగా, భవానీ ద్వీపంలో నాలుగు అడుగుల మేరకు నీరు ప్రవహిస్తోంది. రిటైనింగ్ వాల్ వెంబడి ఇళ్లలోకి ఊట నీరు వస్తుండటంతో గృహాలు నీట మునుగుతాయని ఆయా ప్రాంతాల వారు ఆందోళన చెందుతున్నారు.

- బ్యారేజీకి 5.81 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో
- విజయవాడ-అవనిగడ్డ కరకట్టను తాకిన నీరు
- మరింత పెరిగితే కరకట్ట రోడ్డుపైకి వరద
- భవానీ ద్వీపంలో 4 అడుగుల మేర ప్రవాహం
- హరిత బెర్మ్ పార్క్‌ను తాకిన వరద నీరు
- రిటైనింగ్ వాల్ వెంబడి ఇళ్లలోకి ఊట



విజయవాడ-అవనిగడ్డ కరకట్టను తాకుతున్న వరద నీరు

**(ఆంధ్రజ్యోతి, మచిలీపట్నం/విజయవాడ):** కృష్ణానదికి భారీగా వస్తున్న వరద విజయవాడ - అవనిగడ్డ కరకట్టను తాకింది. కరకట్ట రోడ్డు అంచులను ఆనుకుని ప్రవహిస్తోంది. వరద మరింత పెరిగితే కరకట్ట రోడ్డుపైకి చేరే ప్రమాదం ఉంది. ఇదే జరిగితే అవనిగడ్డ - విజయవాడకు కరకట్ట మార్గంలో రాకపోకలు నిలిచిపోయే అవకాశం ఉంది. ప్రస్తుతం ఈ మార్గంలో రాకపోకలు సాగించే వారు కూడా ఆందోళన చెందుతున్నారు. విజయవాడ - అవనిగడ్డ కరకట్ట మార్గం ఇప్పటికే పలుచోట్ల కుంగింది. ఆయా ప్రాంతాల్లో గోతులు ఏర్పడ్డాయి. కృష్ణా వరద పంట పొలాలను ముంచెత్తుతూ కరకట్ట రోడ్డును తాకింది. రోడ్డు బలహీనంగా ఉన్న చోట కోతకు గురయ్యే ప్రమాదం పొంచి ఉంది. గత నాలుగు రోజులుగా కరకట్ట రోడ్డును వరద తాకుతూ ప్రవహిస్తోంది మహారాష్ట్రలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వరద ప్రవాహం పెరిగే అవకాశం కనిపిస్తోంది. విజయవాడకు భారీగా వరద వస్తే విజయవాడ - కరకట్ట రోడ్డు మీదకు వరదనీరు వచ్చే అవకాశం ఉంది. కరకట్ట మీదకు వరద నీరు వస్తే మాత్రం విజయవాడ - అవనిగడ్డ కరకట్ట రోడ్డుపై పూర్తిగా వాహనాల మిగతా 8లో..

### ముంపులో భవానీ ద్వీపం

భవానీద్వీపం వరద ముంపునకు గురైంది. ఆదివారం ఉదయం నుంచి భవానీ ద్వీపంలోకి వరద నీరు వస్తోంది. ఆరు లక్షల క్యూసెక్కుల వరద నీరు దాటితే భవానీ ద్వీపానికి వరద నీరు వస్తుంది. గత రెండు రోజులుగా తగ్గుతూ, పెరుగుతున్న వరద కారణంగా ద్వీపంలో ఆ మేరకు వరద ప్రవహిస్తోంది. ప్రస్తుతం భవానీ ద్వీపంలో నాలుగు అడుగుల మేర వరద నీరు ఉంది. నేల మీద లాన్, మొక్కలు, ఓపెన్ జిమ్, ఓపెన్ మ్యూజిక్ ఎక్విప్‌మెంట్స్, పాత్‌వేలు, సెల్ఫీ పాయింట్స్ వంటివి వరద ముంపులో చిక్కుకున్నాయి. కాటేజీలకు మాత్రం ఎలాంటి నష్టం జరగలేదు. ఏడు లక్షల క్యూసెక్కుల వరద దాటితే మాత్రం హరిత బెర్మ్ పార్క్ నీట మునిగే అవకాశం ఉంది. హరిత బెర్మ్ పార్క్‌కు ఇప్పటికే వరదనీరు చేరుకుంది. లోపలికి వరద రాకుండా ఉండటానికి బెర్మ్‌పార్క్ అధికారులు, సిబ్బంది పెద్ద ఎత్తున ఇసుక బస్తాలను సిద్ధం చేసి వరదనీరు చేరే చోటు వేస్తున్నారు. దీంతో ప్రస్తుతానికి అయితే వరద లోపలికి రాలేదు. వరద తీవ్రత ఏ కాస్త పెరిగినా కూడా బెర్మ్ పార్క్ లోపలికి చేరే అవకాశం ఉంది.

అమరావతికి మలేషియా బృందం

10లో

లైంగిక దాడికి గురైన బాలికకు రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ శైలజ పరామర్శ

10లో

# రూ.10 లక్షల సొంత నిధులతో రోడ్డుకు మరమ్మతులు

- టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు నన్నపనేని వీరేంద్ర సేవా స్ఫూర్తి
- పనులు ప్రారంభించి అభినందించిన ఎమ్మెల్యే కుమార్‌రాజా



రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కుమార్ రాజా, చిత్రంలో నన్నపనేని వీరేంద్ర

**కూచిపూడి, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి):** రోడ్డు మరమ్మతులకు సొంత నిధులు రూ.10 లక్షలు కేటాయించి సేవా స్ఫూర్తిని చాటారు టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు నన్నపనేని వీరేంద్ర. వివరాల్లోకి వెళితే.. పామర్రు నియోజకవర్గంలోని పెడసనగల్లు నుంచి అయ్యంకి వెళ్లే రోడ్డు అధ్వానంగా తయారైంది. మూడు కిలోమీటర్ల మేర గోతులతో నిండిపోయింది. రాకపోకలు సాగించడానికి విద్యార్థులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజల ఇబ్బందులను కళ్లారా చూసిన టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు నన్నపనేని వీరేంద్ర చలించిపోయారు. పెడసనగల్లు నుంచి అయ్యంకి వరకు రోడ్డు మరమ్మతులకు తన సొంత నిధులు రూ.10 లక్షలు మిగతా 8లో..

### మది నిండా ఆధ్యాత్మిక పండుగ!

గ్రాండ్ షో.. మెగా కార్నివాల్

- నేటితో విజయవాడ ఉత్సవ్ ముగింపు
- ఎంజీ రోడ్డులో 2 కిలోమీటర్ల మేర కార్నివాల్
- పాల్గొననున్న 3 వేల మంది కళాకారులు

10లో

## దావులూరులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**కంకిపాడు, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) :** వైసీపీ హయాంలో అభివృద్ధికి దూరంగా దావులూరు ఉందని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. మండలంలోని దావులూరులో రూ. 60 లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపన చేశారు. అదే విధంగా ఈ ఏడాదిన్నర కాలంలో రూ. 50 లక్షలతో అభివృద్ధి జరిగిన పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా గత వైసీపీ హయాంలో అభివృద్ధి జరగలేదన్నారు. ప్రజలకు పావలా పంచి ముప్పావలా జగన్ దోచుకున్నాడని మండి పడ్డారు. ఈ కార్యక్రమంలో ఉయ్యూరు ఏఎంసీ చైర్మన్ కొండా ప్రవీణ్, కంకిపాడు ఏఎంసీ వైస్ చైర్మన్ కళ్యాణి, సర్పంచ్ కె. లక్ష్మీ, జల్లె కోటేశ్వరరావు, వీరంకి పావనమూర్తి, పామర్తి రమేష్, గాలంకి వెంకటేశ్వరరావు, వల్లె విజయ్ కుమార్, గాలంకి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ నాయకులు కందుల రాజేష్, ముప్పా రాజా తదితరులు పాల్గొన్నారు.



కానూరులో పింఛన్ల పంపిణీలో యార్లగడ్డ సుచిత్ర.. వెలగపూడి శంకరబాబు.. బాపులపాడులో సూర్యం.. కానుమోలులో రాజేశ్వరరావు..

# బాబు రాకతో పేదలకు ఆర్థిక భరోసా

**పెనమలూరు, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి):** ఒకటిన పెన్షన్ల పంపిణీతో దసరా పండుగ ముందే వచ్చిందని వృద్ధులు సంతోషంలో మునిగిపోయారు. దసరాకు ఒక రోజు ముందు ఒకటో తేదీ రావడంతో మండలంలోని అన్ని ప్రాంతాల్లో సామాజిక పెన్షన్లను పంపిణీ చేశారు. యనమలకుదురులో ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పెన్షన్లను పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో యనమలకుదురు టీడీపీ నాయకులు అనంతనేని ఆజాద్, మునిసిపల్ కమిషనర్ షేక్ నజీర్, తమ్ము అశోక్ చక్రవర్తి, కళ్యాణపు శ్రీనివాసరావు, మాచిన శివకుమార్, వెలగపూడి రాజశేఖర్, సుంకర చినబాబు, సత్యనారాయణ, మల్లంపాటి విజయలక్ష్మి, సంపర శేఖర్ తదితరులు పాల్గొన్నారు. పెనమలూరులో జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు కోయ ఆనంద్ ప్రసాద్, కానూరులో జరిగిన కార్యక్రమంలో యార్లగడ్డ సుచిత్రలు పెన్షన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తోటకూర ఉదయభాస్కర్, చిగురుపాటి శ్రీనివాస్, కలపాల శ్రీధర్, సంగెపు రంగారావు, అబ్దుల్ ఇర్ఫాన్ బాషా, మాబు సుబాని, ముసునూరు శ్రీనివాసరావు, కొమ్మినేని శ్రీనివాస్, పూర్ణ పాల్గొన్నారు.

**కానూరు:** కానూరు కామయ్యతోపు ప్రాంతంలో బుధవారం టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు, కనకదుర్గమ్మ ఆలయ కమిటీ సభ్యుడు వెలగపూడి శంకరబాబు వృద్ధులకు పింఛన్‌లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పింఛన్‌లు పంపిణీలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ప్రథమంలో ఉందన్నారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు పులి రాఘవేంద్రరావు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కోటేశ్వరరావు, అబ్రహాం, ప్రభావతితోపాటు స్థానికులు పాల్గొన్నారు.

**హనుమాన్‌జంక్షన్ :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేద ప్రజలకు మరింత భరోసా కల్పిస్తున్నాయని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిరుమామిళ్ల సూర్యం తెలిపారు. బుధవారం బాపులపాడులో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ కార్యక్రమం టీడీపీ గ్రామ అధ్యక్షుడు అట్లూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది నిర్వహించారు. చిరుమామిళ్ల సూర్యం పాల్గొని పలువురికి పింఛన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరక్టర్ గార్లపాటి రాజేశ్వరరావు, టీడీపీ నాయకులు మొవ్వా వేణుగోపాల్, పొట్లూరి ఫణి, వరిగంజి కిషోర్, చీలి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

**హనుమాన్‌జంక్షన్‌రూరల్ :** పేదలు, వృద్ధుల జీవన ప్రమాణాలు మెరుగుపరచి ఆర్థిక భరోసా కల్పించే విధంగా ప్రతి నెల 1వ తేదీన ఎన్టీఆర్ పెన్షన్ల పంపిణీ నిర్వహించడం కూటమి ప్రభుత్వం వల్లే సాధ్యమని ఎస్ఎస్ఎల్సీ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ల గోపాలకృష్ణ, రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ దయాల రాజేశ్వరరావు వేర్వేరు కార్యక్రమాల్లో అన్నారు. బాపుల పాడు మండల వ్యాప్తంగా గ్రామాల్లో బుధవారం ఎన్టీఆర్ పెన్షన్ల పంపిణీ నిర్వహించారు. టీడీపీ నాయకులు గ్రామాల్లోని అర్హులైన వారి ఇళ్లకు వెళ్లి పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.



యనమలకుదురు పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే బోడె ప్రసాద్

## జీఎస్టీ తగ్గింపుతో పేదలకు మేలు

ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

**గన్నవరం, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) :** కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడంతో పేద మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. కేసరపల్లిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పింపిణీని బుధవారం ఆయన ప్రారంభిచారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, జీఎస్టి పన్ను తగ్గించడం ద్వారా పేద మధ్య తరగతి ప్రజలకు ప్రతినెలా రూ.15 వందల వరకు ఆదావుతుందన్నారు. అనంతరం కేసరపల్లి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుంభకోణం కాఫీ షాప్‌ను ఎమ్మెల్యే యార్లగడ్డ ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చేబ్రోలు మౌనిక, టీడీపీ మండల అధ్యక్షుడు గూడపాటి తులసీ మోహన్, చిరుమామిళ్ల సూర్యం, బచ్చుల బోసు, మాజీ జడ్పీటీసీ సభ్యులు ఎంవిఎల్ ప్రసాద్, అన్నే హరికృష్ణ, సుధాబత్తుల రామకృష్ణ, నీలం అశోక్, కోసూరు వెంకటేష్, అన్నే అంజిబాబు పాల్గొన్నారు.



కాఫీ షాపును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే యార్లగడ్డ

# వరద.. వణుకు

(7వ పేజీ తరువాయి)

రాకపోకలు నిలిచిపోయే ప్రమాదం ఉంది. ఇదే జరిగితే బందరు రోడ్డుపై ట్రాఫిక్ ప్రభావం పడే అవకాశం ఉంటుంది.

### ఇళ్లలోకి ఊట నీరు

బ్యారేజీ దిగువన పద్మావతి ఘాట్ నుంచి రామలింగేశ్వరనగర్ వరకు కృష్ణా రీటెయినింగ్ వాల్ వెంబడి ఉంటున్న ప్రాంతాలలో వరద ప్రమాదం లేకున్నా.. భూమిలో నుంచి ఊట నీరు వస్తోంది. రామలింగేశ్వరనగర్, తారకరామా నగర్, కృష్ణలంక, రణదివెనగర్ తదితర ప్రాంతాలలో ఊట ఇళ్లలోకి చేరుతోంది.

### మినుము, పసుపు పంటలకు తీరని నష్టం

కృష్ణానదికి వరదల కారణంగా జిల్లాలో 2,171 మంది రైతులకు చెందిన 1451.48 హెక్టార్లలో వాణిజ్య పంటలు నీటిలో మునిగినట్లు ఉద్యాన శాఖ అధికారులు ప్రాథమిక నివేదికను ప్రభుత్వానికి పంపారు. తోట్లవల్లూరు మండలంలో కంద పంట నెలా, రెండు నెలల్లో చేతికివచ్చే సమయంలో, అంతర పంటగా మినుమును ఇప్పటికే సాగు చేశామని, మినుముపైరు పూర్తిస్థాయిలో నీటమునగడంతో ఆ పైరు పూర్తిగా కుళ్లిపోతుందని రైతులు చెబుతున్నారు. మోపిదేవి మండలం కే-కొత్తపాలెం, బొబ్బర్లంక, మోపిదేవివార్పు తదితర గ్రామాల్లోని వాణిజ్య పంటలు, కూరగాయల తోటలు నీటిలోనే ఉండిపోయాయి.



చిన అవుటపల్లి.. పోరంకిలో వృద్ధులకు సన్మానం

## ఘనంగా వృద్ధుల దినోత్సవం

**గన్నవరం, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) :** వృద్ధులను గౌరవించాలని సీనియర్ రొటేరియన్, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి అన్నారు. మండలంలోని చిన అవుటపల్లి పుణ్యచారిటీస్ వృద్ధాశ్రమం నందు కార్యదర్శి జాస్తి విజయభూషణ్‌కుమార్ సహకారంతో రోటరీ క్లబ్ ఆఫ్ గన్నవరం ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ వృద్ధుల దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. రిటైర్డ్ లైబ్రేరియన్ దొండపాటి బాబూరావుతో పాటు పలు వురిని ఘనంగా సత్కరించారు. ఏఎంసీ వైస్ చైర్మన్ కొండేటి వెంకటేశ్వరరావు, రోటరి అధ్యక్షుడు జీవి రవిబాబు, కార్యదర్శి కె.నాగరాజు, రోటరీయన్‌లు కొల్లి సత్య జగదీశ్వరరావు, రిటైర్డ్ ఎంపీ డీవో ఏంజెల్ విజయకుమార్, ఆవుటపల్లి మోహనరావు తదితరులు పాల్గొన్నారు. **పెనమలూరు :** సమాజంలో వృద్ధులకు చేసే సేవ తల్లిదండ్రులకు చేసే సేవతో సమానమని టీడీపీ తాడిగడప మునిసిపాలిటీ అధ్యక్షుడు అనుమోలు ప్రభాకర రావు అన్నారు. బుధవారం పోరంకిలో జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన మునిసిపల్ కమిషనర్ షేక్ నజీర్‌తో కలిసి పాల్గొని వృద్ధులకు పెన్షన్లు, పండ్లు, నిత్యావసరాలు పంపిణీ చేసి వారిని సన్మానించారు. అనుమోలు మాట్లాడుతూ, వృద్ధులకు అవసరమైన ఆర్థిక వెసులుబాటుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని వ్యాఖ్యానించారు. వాసు, తుమ్మల రాంకుమార్ పాల్గొన్నారు.



భవానీల కాళ్లకు లేపనం రాస్తున్న పుట్టగుంట సతీష్

## భవానీలకు సేవలు

**హనుమాన్‌జంక్షన్‌రూరల్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) :** విజయ నగరం లాంటి సుదూర ప్రాంతాల నుంచి కాలినడకన వస్తున్న భవానీలకు వైద్యసేవలతో పాటు విశ్రాంతి, అన్నప్రసాద వితరణ సేవలందించడం అభినందనీయని, నిర్వాహకులే స్వయంగా సేవలందిచడం పట్ల పలువురు భవానీలు ఆనందం వ్యక్తం చేశారు. బొమ్ములూరులో వీహెచ్‌పీ జాతీయ ట్రస్టీ పుట్టగుంట సతీష్‌కుమార్ ఏర్పాటు చేసిన సేవా శిబిరంలో బుధవారం కాళ్లకు బొబ్బలెక్కిన భవానీలకు ఆయనే స్వయంగా కాళ్లకు లేపనం రాశారు. పుట్టగుంట కుమార్తె డాక్టర్ అన్విత వైద్యశిబిరాన్ని పర్యవేక్షిస్తూ సేవలందిస్తున్నారు.

## విషప్రచారం ఆపాలి

● వైసీపీపై టీడీపీ మండిపాటు

**ప్రసాదంపాడు, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి):** ప్రసాదంపాడులోని రహదారుల అభివృద్ధిపై ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసయ్య, సర్పంచ్ సర్నాల గంగారత్నం చర్చించుకుంటే.. వైసీపీ నాయకులు అధిప త్య పోరని విషప్రచారం చేస్తున్నారని వార్డు సభ్యుడు సర్నాల బాలాజీ మండిపడ్డారు. బుధవారం ఆయన మా టాడుతూ, కూటమి ప్రభుత్వ హాయాంలో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పర్యవేక్షణలో ప్రసాదంపాడు లో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని, ఏళ్లనాటి సమస్య అయినా శక్తి కళ్యాణ మండపం రోడ్డును ఎమ్మెల్యే వెంకట్రావు ప్రతిష్టాత్మకంగా తీసుకొని అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో నిర్మిం చారని గుర్తుచేశారు. తమపై వైసీపీ చేస్తున్న విషప్రచారాన్ని ఆపకుంటే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

### రూ.10 లక్షల సొంత నిధులతో రోడ్డుకు మరమ్మతులు

(7వ పేజీ తరువాయి)

కేటాయించారు. ఈ పనులను పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పెడసనగల్లు గ్రామా భివృద్ధితో పాటు మొవ్వ మండలంలో వీరేంద్ర చేస్తున్న సేవా కార్యక్రమాలు పలువురికి స్ఫూర్తిదాయకం అన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ ముందుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ లింగమనేని రామలింగేశ్వరరావు, కూటమి నాయకులు వీరంకి తులసీదాస్, తాతా దుర్గాప్రసాద్, తాతా ప్రభాకరరావు, యార్లగడ్డ శ్రీనివాసరావు, వీర్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

















































జంక్షన్ వాసవీ మండపంలో మహిషాసురమర్దనిదేవిగా వాసవీమాత.. మల్లవల్లి మైసమ్మతల్లి.. రామవరప్పాడు వెంకమ్మ పేరంటాలు.. కానూరు పార్వతీ దేవి.. గన్నవరం లక్ష్మీ తిరుపతమ్మ ఆలయంలో..

# విజయానికి ప్రతీక మహిషాసురమర్దిని

**హనుమాన్‌జంక్షన్‌రూరల్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి):** చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా బుధవారం మహిషాసురమర్దిని అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. మల్లవల్లిలో నిర్వహిస్తున్న దసరా మహోత్సవాల్లో భాగంగా అర్చకుడు శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో కుంచపు రాంబాబు, అన్నపూర్ణ దంపతులు ప్రత్యేక పూజ నిర్వహించారు. రంగన్నగూడెంలో అమ్మవారికి పూజలు నిర్వహించారు.



కాటూరులో పూజలు

**హనుమాన్‌జంక్షన్:** దేవీ నవరాత్రుల్లో భాగంగా శ్రీలక్ష్మీవేంకటేశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం రాజరాజేశ్వరిదేవిని వీరలక్ష్మిగా అలంకరించి పూజలు నిర్వహించారు. వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం, బాపులపాడు శివాలయంలో అమ్మవారు మహిషాసురమర్దినిగా భక్తులకు దర్శనం ఇచ్చారు.

**గన్నవరం :** పాత గన్నవరంలోని లక్ష్మీ తిరుపతమ్మ ఆలయంలో బుధవారం మహిషాసురమర్దని దేవిగా భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. ఆలయ కమిటీ అధ్యక్షులు జాస్తి శ్రీధర్ పూజలు చేశారు. గాయత్రి మందిరం, వెంకటేశ్వరస్వామి ఆలయం, యాదవుల రామాలయం, దావాజీగూడెం, సూరంపల్లిలో పూజలు జరుగుతున్నాయి.

**ప్రసాదంపాడు:** రామవరప్పాడు శ్రీవెంకమ్మ పేరంటాలు అమ్మవారిని దసరా శరన్నవరాత్రి సందర్భంగా మహి షాసురమర్దినిదేవి అవతారంలో బుధవారం అలకరించారు. అనంతరం మహిళలు సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుని తీర్థప్రసాదాలు స్వీకరించారని ఈవో ప్రియాంక తెలిపారు.

**ఉయ్యూరు :** ఉయ్యూరు, పరిసర గ్రామాల్లో జరుగుతున్న దసరా ఉత్సవాల్లో భాగంగా మహిషాసుర మర్దనిగా అమ్మవారిని అలంకరించారు. శ్రీజగదాంబ సమేత సోమేశ్వరస్వామి ఆలయంలో మహిషాసురమర్దని అలంకారంలో ఉన్న అమ్మ వారిని భక్తులు దర్శించి పూజలు చేశారు. కాటూరులో కొలుసు పోతురాజు మిత్రమండలి ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష పూజలు చేశారు. పోతురాజు, శ్రీకాంత్ దంపతులు పూజలో పాల్గొన్నారు.

**కానూరు :** కానూరులోని పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో పార్వతీ అమ్మవారు బుధవారం భక్తులకు మహిషాసురమర్దినిగా దర్శనమిచ్చారు. మహిళలు అమ్మవారికి సహస్ర కుంకుమార్చన నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. పూజారులు ఫణి, కృష్ణఫణి పూజా క్రతువులు నిర్వహించారు.

## బ్రాయిలర్ ధరలు

| అమరావతి | (రూ.లలో) |
|---|---|
| బ్రాయిలర్ బర్డ్ | 127, 137, 147 |
| చికెన్ విత్ స్కిన్ | 242 |
| చికెన్ స్కిన్‌లెస్ | 252 |

నెక్ కోడిగుడ్ల ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 525

**NOTICE TO GENERAL PUBLIC**

This is to inform all the General Public through this paper publication that my client by name YADLA HARIKA D/o. Y Nageswara Rao aged about 38 years R/o. Flat No 119 Rattaiah Residency Poranki Penamaluru Mandal YSR Tadigadapa Municipality PinCode 521137 had entered into agreement of sale with Mogilisetti Ganesh S/o Satyanaranyana Rio 4-24 Nidamanuru with respect to Notice Schedule property Who is the absolute owner of the notice schedule property vide registered sale deed No 17071/2024 on the file of SRO kankipadu sub-registrar and my client paid an amount of Rupees 25,00,000/- vide Account Transfer on 28.08.2025 and My Client is forwarding to get register the notice schedule property in her favor and if anybody having any claims or interest or any kind of objection with respect to notice schedule property shall inform their objection in written either to my Client or to the below mentioned address directly within 7 days from the date of this publication and if no objection is raised by anybody with in 7 days it shall be considered that there are no objections interest and claims from any of public over the notice schedule property and my client will proceed further for registration in her favor. Schedule: Residential open Plot No 69 in an extent of 272.34 sq yard in, RS No 131/4 of penamaluru village in GREEN DELIGHT EMPIRE of SUN SIRI PROJECTS GREEN DELIGHT EMPIRE vide APCRDA approved plan No 37/2023/1168/APCRDA/DPMS on the file of SRO kankipadú sub-registrar with all easement rights EAST: Plot No 42,SOUTH Plot No 68,WEST: 12 Feet Road,NORTH: Plot No 70&71,

**B.V.S. NAGARAJ,** Advocate
**Royal Legal Works & Chambers**
1st Floor, Prasanth Lodge Building, 14-18-9,
Near Hotel Ilapuram, Gandi Nagar, Vijayawada,
Andhra Pradesh - 520003, NTR District, A.P.
Mobile : 88861 32345


Vijayawada
Dt : 01-10-2025
























# మది నిండా.. ఆధ్యాత్మిక పండుగ!



అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు ● ఆధ్యాత్మికతను పెంచిన రాహుల్ పాటలు ● కాక రేపిన కారుణ్య గీతాలు ● ఊపేసిన కార్తీక్ గానం ● నేటితో ముగియనున్న ఉత్సవ్




విజయవాడ కల్చరల్/విజయవాడ సిటీ/ఇబ్రహీంపట్నం/గొల్లపూడి, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): కనకదుర్గా నగర్‌లో ఏర్పాటుచేసిన కళావేదికపై ఉదయం కవులూరుకు చెందిన ఉదయశ్రీ గీత బృందం భక్తి సంకీర్త, సందీప్ మృదంగలయ విన్యాసం, పీపీఏ ప్రసాద్ భక్తి సంగీత విభావరి, కామేశ్వరి బృందం భక్తిరంజని, ఏలూరుకు చెందిన రమేష్ బాబు బృందం బుర్రకథ ఘనంగా జరిగాయి. నగరానికి చెందిన ఎన్ రిషిత సహస్ర బృందాలు ప్రదర్శించిన కూచిపూడి నృత్యరీతులు భక్తులను భక్తి పారవశ్యంలో నడిపించాయి. నగరోత్సవం వేడుకల్లో మల్లేశ్వరి బృందం కోలాటం, రేవతి బృందం చెక్క భజనలు తెలుగు ప్రాచీన కళా వైభవాన్ని భక్తుల ముందు సాక్షాత్కారింపచేశాయి. నగరానికి చెందిన స్వాతివాహిని బృందం, శోభ బృందం కూచిపూడి కళా వైభవాన్ని ఇనుమడింపజేశాయి. కళాబృందాలు అమ్మవారి ప్రసాదం, జ్ఞాపిక అందుకుని దుర్గమ్మ దర్శనంతో పరవశించారు. వీఆర్వో గంగాధర్, సైదా పర్యవేక్షించారు.



### సంగీత కళాశాలలో..

ఘంటసాల ప్రభుత్వ సంగీత కళాశాలలో ఘంటసాల పవన్‌కుమార్ శిష్యులు హాపీషా చౌదరి బృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్యాంశాలు జనరంజకం చేశాయి. అమలాపురానికి చెందిన వీ సత్యనారాయణ తోలుబొమ్మలాట కనువిందు చేసింది. విశాఖపట్నానికి చెందిన విజయ్‌కుమార్ డాల్ డాన్సులు, రోబోట్ డాన్సులతో పరమానందభరితుల్ని చేశారు. జి.ప్రియ శాస్త్రీయ నృత్య ప్రదర్శన నయనానందకరంగా సాగింది. "కలహాల కాపురం" నాటిక నవ్వులతో పాటు సందేశాన్ని పంచిది.



### తుమ్మలపల్లి కళాక్షేత్రంలో..

హైదరాబాద్‌కు చెందిన మయూరి డాన్స్ అకాడమీ బృందం, వైదేహి శుభాస్ బృందాలు పుష్పాంజలి, మహిషాసుర మర్దిని, కామాక్షి స్తుతి, రామకీర్తన, మహాకాళి వంటి అంశాలతో చూడచక్కని ప్రదర్శన చేసి ఆహూతులను ఆద్యంతం మైమరిపించారు. గుంటూరుకు చెందిన పెరవలి నందకుమార్ సంగీత కచేరి శ్రోతలకు వీనులు విందునందించింది. గుంటూరుకు చెందిన పీవీ రమణ బృందం లెనిన్, నాగరాజు బృందంగా సాగించిన జానపద గేయాలు ప్రేక్షకులను ఉర్రూతలూగించాయి. జయహో జయహో జానపదం, కోనసీమ, రామచంద్రపురానికి చెందిన ప్రేమానందం బుర్రకథ నవరసభరితంగా సాగింది. కాకినాడకు చెందిన వనపర్తి ఏడుకొండలు బృందం ప్రదర్శించిన తోలుబొమ్మలాట ప్రేక్షకులను అలరించింది. జోరుగా ప్రదర్శించిన శిక్షణ రాయబారం నాటకం రక్తికట్టించింది. చివరగా శ్రీ కృష్ణ రాయబారం నాటక ప్రదర్శన జరిగింది.

### ముగిసిన కొండపల్లి విజయనర్తనం

కొండపల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో దసరా పండుగను పురస్కరించుకుని నిర్వహిస్తున్న విజయనర్తనంలో భాగంగా చివరిరోజు వందమంది విద్యార్థులు శాస్త్రీయ జానపద నృత్యాంశాలను ప్రదర్శించారు. హైదరాబాద్‌కు చెందిన ప్రియదర్శిని బృందం 30 మందితో ఆనంద నర్తన గణపతి, శంభో శివా, ప్లేట్ డాన్స్ తిల్లానా వంటి అంశాలతో అలరించగా, వాసుదేవరావు బృందం పుష్పాంజలి,



శ్రీ విఘ్నరాజ భజే, ఘర్వదేవిస్తుతి, నామ రామాయణం, తిల్లానా, దాండియా అంశాలతో ప్రేక్షకులను ఉర్రూతలూగించాయి. నగరానికి చెందిన సీహెచ్ అజయ్‌కుమార్ శిశు బృందం 40 మంది కూచిపూడి నృత్యాంశాలు, జానపదాలు ప్రదర్శించి పెద్దల ప్రశంసలు అందుకున్నారు. మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్, కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్ చిట్టిబాబు, కమిషనర్ రమ్యకీర్తన పాల్గొని కళాకారులను అభినందించి సత్కరించారు.

### పున్నమి ఘాట్‌లో..

అన్నమాచార్య అద్భుత కీర్తనలకు కర్నాటక శాస్త్రీయ సంగీతాన్ని జోడించి మధురమైన కంఠంతో రాహుల్ వెల్లల్ పాడిన కీర్తనలు పున్నమి ఘాట్‌లో ఆధ్యాత్మికతను ఉప్పొంగించాయి. బెంగళూరుకు చెందిన రాహుల్ కర్నాటక సంగీతంలో సిద్ధహస్తుడు. ప్రపంచంలోనే ఎన్నో ప్రాంతాల్లో తన అద్భుతమైన గాత్రంతో ప్రేక్షకులను మెప్పించారు. విజయవాడ ఉత్సవ్‌లో భాగంగా పున్నమి ఘాట్‌లో బుధవారం రాత్రి అతడు తన గాత్రంతో మైమరిపించాడు. దాదాపు 45 నిమిషాల పాటు విరామం లేకుండా ఆధ్యాత్మిక గానకచేరి చేసి ప్రేక్షకుల మెప్పు పొందాడు. కూచిపూడి నర్తకి అనన్య రెడ్డి బృందం ఇచ్చిన ప్రదర్శన ఆకట్టుకుంది. మహిషాసుర సంహారాన్ని, అమ్మవారి ఉగ్రరూపాన్ని ఈ బృందం అద్భుతంగా ప్రదర్శించింది. సింగర్ అయ్యప్ప సాయి కృష్ణన్ ఓం శివోహం.. ఓం శివోహం..రుద్ర నామం భజేహం అంటూ భక్తి గితాలు ఆలపించి ప్రేక్షకులను ఆధ్యాత్మిక లోకానికి తీసుకెళ్లాడు. ఆ తర్వాత పలు సినీ గితాలు ఆలపించి యువతలో జోష్ నింపాడు.

### కాకరేపిన.. కారుణ్య

పున్నమి ఘాట్‌లో బుధవారం రాత్రి జరిగిన కారుణ్య లైవ్ కాకరేగింది. ప్రఖ్యాత సింగర్ కారుణ్య తన మధురమైన కంఠంతో తన అభిమానులను, ప్రేక్షకులను మరోలోకంలోకి తీసుకెళ్లాడు. వేదికపై జరుగుతున్న కారుణ్య గాన లహరికి యువత కాలు కదిపింది. వేదిక ముందుకు దూసుకెళ్లి డ్యాన్సులు చేశారు. ప్రేమలో విఫలమైన మజ్నులను దృష్టిలో ఉంచుకుని వారికోసం ప్రత్యేకంగా విరహ గీతాలను ఆలపించి ఓలలాడించాడు. సరిగమ.. పదనిసలను కృష్ణాతీరంలోని సుతిమెత్తని అలల మాదిరిగా ఆలపించి రంజింపజేశాడు.

### గొల్లపూడిలో ఊపేసిన కార్తీక్ గానం

అతడు పాడిన ప్రతి పాట అద్భుతం, అమోఘం, అనిర్వచనీయం. అతడు గొంతు విప్పితే స్వరం కలపాల్సిందే. పాట అయిపోయే వరకు చప్పట్లు కొట్టాల్సిందే. ప్రతి ఒక్కర్నీ తన స్వరాల ఝరిలో ఓలలాడించి మైమరిపించారు సింగర్ కార్తిక్ ! విజయవాడ ఉత్సవ్‌లో భాగంగా గొల్లపూడి ఎగ్జిబిషన్ మైదానంలో బుధవారం కార్తీక్ లైవ్ మ్యూజిక్ కన్సర్ట్ ఆద్యంతం అదిరిపోయింది. అద్భుతంగా సాగింది. ఇప్పటి వరకు జరిగిన కాన్సర్ట్లన్నీ ఒక లెక్క అయితే కార్తీక్ కన్సర్ట్ మరో లెక్క అన్నట్లుగా సాగింది. దసరాకు పండుగ ముందు రోజు ఎగ్జిబిషన్‌కు ప్రేక్షకులు భారీగా తరలి వచ్చారు. కార్తీక్ లైవ్ మ్యూజిక్ కన్సర్ట్ ఎప్పుడు మొదలవుతుందా అని ఎదురు చూశారు. వారి ఆశలకు తగ్గట్టుగానే షో కొనసాగింది.

### మిత్రమండలి, డెకాయిట్ చిత్రాల టీజర్స్ విడుదల

దసరా ఉత్సవ్‌లో భాగంగా గొల్లపూడి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో బుధవారం తెలుగు మూవీ మిత్రమండలి టీమ్ సందడి చేశారు. ఈ సందర్భంగా చిత్రం టీజర్ ప్రదర్శించారు. చిత్ర మ్యూజిక్ డైరెక్టర్ ఆర్ ఆర్ ధృవన్ చిత్రంలోని పాటను పాడి ఆడియన్స్‌ను అలరించారు. హీరో ప్రియ దర్శి, సోషల్ మీడియా క్వీన్ నీహారిక, ప్రసాద్ బెహరా, లడ్డా సందడి చేశారు. సుడిగాలి సుధీర్ నటించిన హైలెస్సో ప్రమోషన్ పోస్టర్‌ను విడుదల చేశారు. అడవిశేషు నటించిన డెకాయిట్ చిత్రం టీజర్‌ను ప్రదర్శన చేశారు. కార్తీక్ లైవ్ మ్యూజిక్ కన్సర్ట్, మిత్రమండలి టీజర్ విడుదలకు ముందు స్టేజ్‌పై సత్య మాస్టర్ బృందం వారు పలు చిత్రాల్లోని పాటలకు డాన్స్ చేసి ఆడియన్స్‌ను అలరించారు.







మలేషియా బృందానికి

## సీఆర్‌డీఏ అధికారుల స్వాగతం

కలెక్టరేట్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 1 నుంచి 5 వరకు 5 రోజుల పాటు రాజధాని అమరావతిలో పర్యటించేందుకు మలేషియా బృందం అమరావతికి చేరుకొంది. బృందంలోని సభ్యులైన మలేషియాలోని క్లాంగ్ నియోజకవర్గ పార్లమెంట్ సభ్యులు వైబీ తువాన్ గణపతిరావు వీరమన్, మలేషియా-ఆంధ్ర బిజినెస్ చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి సతీశరావు వెంకటేశం బృందం గన్నవరం విమానాశ్రయానికి చేరుకొన్నారు. సీఆర్‌డీఏ అదనపు కమిషనర్ అమిలినేని భార్గవ్ తేజ, సీఆర్‌డీఏ ఆఫీస్ మేనేజ్‌మెంట్ విభాగ డైరెక్టర్ వల్లభనేని శ్రీనివాసరావు, సీఆర్‌డీఏ కమ్యూనికేషన్స్ విభాగ జేడీ జీ రామరాజు, డిప్యూటీ డైరెక్టర్ అండ్ దక్షిణాసియా ఇన్వెస్టెమెంట్ ఇన్‌చార్జి ఎం సిద్ధార్థ వర్మ మలేషియా ప్రతినిధులకు బొకేలిచ్చి స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. అమరావతిలో అడుగుపెట్టిన ప్రతినిధులకు సిబ్బంది సంప్రదాయ పద్ధతిలో తిలకం దిద్ది స్వాగతం పలికారు.

## బాలికకు రాయపాటి శైలజ పరామర్శ

● వైద్యుల నుంచి వివరాలు తెలుసుకున్న రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్

వన్‌టౌన్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): నున్న పోలీసుస్టేషన్ పరిధిలో బాబాయి నుంచి లైంగిక దాడికి గురై విజయవాడ పాత ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలికను బుధవారం రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె బాధితురాలిని సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. సకాలంలో వైద్యం అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. కేసు విచారణను తక్షణమే చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు. బాధిత బాలికకు కౌన్సెలింగ్ ఇవ్వాలని జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ పీడీకి సూచించారు. బాధిత బాలిక పిన్ని, అమ్మమ్మను ఆమె ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. డిశార్జి తరువాత బాలిక నిర్ణయం మేరకు హోమ్‌లో పెట్టాలని అధికారులకు సూచించారు. జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారిణి షేక్ రుక్సానా సుల్తానా బేగం, నోడల్ ఆఫీసర్ సాయిగీత, డీసీటీవో ఎం రాజేశ్వరరావు, ఓఎస్‌సీ సిబ్బంది, డీసీపీయూ సిబ్బంది పాల్గొన్నారు.



గాంధీ కొండపై ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ, సీపీ రాజశేఖర్ బాబు

## గాంధీ కొండను పరిశీలించిన కలెక్టర్, సీపీ

వన్‌టౌన్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): గాంధీ జయంతిని పురస్కరించుకుని గురువారం వన్‌టౌన్‌లోని గాంధీ కొండపై పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు రాక సందర్భంగా బుధవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జీ లక్ష్మీశ, పోలీసు కమిషనర్ ఎస్వీ రాజశేఖర్ బాబు సంబంధిత అధికారులు, గాంధీ కొండ ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కొండపై చేపట్టిన ఏర్పాట్లు గురించి కలెక్టర్, సీపీలు అధికారులను, గాంధీ కొండ ప్రతినిధులను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో అప్రమత్తంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలీసు కమిషనర్ మాట్లాడుతూ గాంధీకొండ పరిసర ప్రాంతాల్లో, వీవీఐపీలు ప్రయాణించే మార్గాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమన్వయం చేసుకుని కట్టుదిట్టమైన భద్రత, పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయటం జరుగుతుందన్నారు. గాంధీ కొండ కమిటీ చైర్మన్ డాక్టర్ గాంధీ వీసీ కాజ, వెస్ట్ ఏసీపీ దుర్గారావు, కొత్తపేట సీఐ పాల్గొన్నారు.

# గ్రాండ్ షో.. మెగా కార్నివాల్

● 3 వేల మంది కళాకారులతో అతిపెద్ద కార్నివాల్
● ప్రారంభించనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు





ఆంధ్రజ్యోతి, విజయవాడ: పది రోజులుగా నగరంలో తళుక్కుమనిపించిన 'విజయవాడ ఉత్సవ్' ముగింపు సందర్భంగా గురువారం నగరంలో 'మెగా కార్నివాల్' నిర్వహిస్తున్నారు. తొలి ప్రయత్నంలోనే ప్రపంచంలోనే అత్యద్భుతమైన మెగా కార్నివాల్‌ను నిర్వహిస్తున్నారు. ప్రపంచం గుర్తించేలా మెగా కార్నివాల్‌కు గిన్నిస్ రికార్డు సాధించే ప్రయత్నాన్ని చేస్తున్నారు. ఈ మేరకు ఏర్పాట్లన్నీ సిద్ధమయ్యాయి. పోలీసు కంట్రోల్ రూమ్ నుంచి బెంజిసర్కిల్ వరకు 2 కిలోమీటర్ల మేర మెగా కార్నివాల్ సాగుతుంది. ఇందులో దసరా థీమ్‌తో పగటి వేషాల ప్రదర్శన, అమ్మవారి ఉత్సవ మూర్తులున్న రథం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. దసరా ఉత్సవాలంటే మైసూరు, కలకత్తాలే కాదని ఆ స్థాయిలో అంతకు మించి విజయవాడలోనూ నిర్వహించగలమని ఇప్పటికే నిర్వాహకులు జాతీయస్థాయిలో పది రోజులుగా విజయవాడ ఉత్సవ్ నిర్వహణ ద్వారా గుర్తింపు తీసుకువచ్చారు. గిన్నిస్ నిర్వాహకుల పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరగబోతోంది.

### 3 వేల మంది కళాకారులతో మెగా కార్నివాల్

స్టేడియం నుంచి ప్రారంభమయ్యే ఈ కార్నివాల్‌లో నాసిక్ డోలు, కాళికా వేషాలు, పోతురాజులు, లంబాడి సంప్రదాయ నృత్యం, గుస్సాడి, కేరళ డ్రమ్స్, కర్రసాము, తీన్మార్, సన్నాయి మేళం జరగనున్నాయి. వీటితో పాటు కథాకళి, స్టిక్ వాకర్స్, పగటి వేషాలు, వీర నాట్యం, గరగలు, కొమ్ముకోయ, థింసా, తప్పిటగుళ్లు, వీరగాసలు, బేబీనాట్యం, చెక్కభజనలు, పులివేషాలు, కోలాటం, గారడి, యక్షకళలు, బేతాళసెట్టు, అఘోరాలు, గొరిల్లా డాన్స్‌లు, డప్పు వాయిద్యాలు వంటి దసరా వేషధారణల్లో 3వేల మంది కళాకారులు పాల్గొంటారు. ఈ కళాకారులు రాష్ట్రం నలుమూలలా మండపపేట, రావులపాలెం, రంపచోడవరం, అరకు, బొబ్బిలి, రేపల్లె, విజయనగరం, విజయవాడ (కృష్ణలంక, వన్‌టౌన్, అజిత్ సింగ్ నగర్, యనమలకుదురు), శ్రీకాకుళం, రాజమండ్రి, భద్రాచలం, ఖమ్మం, వరంగల్, కర్ణాటక, గుంటూరు, తాడేపల్లి గూడెం, ధర్మవరం, కర్నూల్ ప్రాంతాలకు చెందిన కళాకారులకే కాకుండా ఇతర రాష్ట్రాల్లోని పుణే, బొంబాయి, హైదరాబాద్ నుంచి కూడా వచ్చి దసరా కార్నివాల్‌లో పాల్గొంటున్నారు.

### ప్రధాన ఆకర్షణగా అమ్మవారి రథోత్సవం

కార్నివాల్‌లో ప్రధాన ఆకర్షణగా అమ్మవారి ఊరేగింపునకు ప్రత్యేకంగా రథాన్ని రూపొందించారు. రథంలో అమ్మవారి ఉత్సవ విగ్రహాలుంటాయి. మంగళవాయిద్యాలు, బృందాల నృత్యాలు, సంప్రదాయ వేషధారణలు, సాంస్కృతిక విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. విజయవాడ దసరా మహోత్సవాలకు మరింత శోభ తీసుకురావడమే కాకుండా ప్రజల్లో భక్తి నింపే వేదికగా నిలవనుంది.

### కార్నివాల్‌ను ప్రారంభించనున్న సీఎం

నగరంలో నిర్వహించే మెగా కార్నివాల్‌కు ముఖ్య అతిథులుగా సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను ఆహ్వానించారు. సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు బందరు రోడ్‌లోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం నుంచి బెంజ్ సర్కిల్ వరకు కార్నివాల్ సాగుతుంది.

### ప్రపంచానికి చాటిచెప్పేలా...

విజయదశమి సందర్భంగా విజయవాడ నగరానికి ప్రపంచవ్యాప్త గుర్తింపును తీసుకురావడమే లక్ష్యంగా మెగా కార్నివాల్‌ను నిర్వహిస్తున్న విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. బుధవారం బందరు రోడ్డులో మెగా కార్నివాల్ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. 3 వేల మంది కళాకారులు పాల్గొని దసరా సంబరాలను మరింత వైభవంగా మార్చనున్నారన్నారు. కార్నివాల్‌ను గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సాధించేందుకు 'సొసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ' ఆధ్వర్యంలో ప్రయత్నం చేస్తున్నామన్నారు. విజయవాడ సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి పరిచయం చేస్తూ, స్థానిక కళాకారులకు కొత్త ఉత్సాహాన్ని నింపే ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

విజయవాడ ఉత్సవ్‌లో

## నేటి ప్రదర్శనలు

గొల్లపూడిలో..
- సాంస్కృతిక, వినోద కార్యక్రమాలు
- మూవీ ఈవెంట్స్
- లైవ్ మ్యూజిక్ కన్సర్ట్

పున్నమిఘాట్‌లో..
- అనన్య రెడ్డి క్లాసికల్ డ్యాన్స్
- సందీప్ నారాయణ లైవ్ మ్యూజిక్ కన్సర్ట్
- డిజె చెండా అండ్ వాటర్ డ్రమ్స్

తుమ్మలపల్లి కళాక్షేత్రంలో..
- భవ్య శ్రీ, కృష్ణవేణి, కూచిపూడి నృత్య ప్రదర్శన
- మంజూష కూచిపూడి నృత్య ప్రదర్శన
- పోపురి గౌరినాథ్ శిష్య బృందం సంగీత విభావరి
- రాజీవ్ బ్రదర్స్ బృందం డప్పుల ప్రదర్శన
- తోట దేవుడు బృందం తోలు బొమ్మలాట
- పౌరాణిక పద్య నాటకం భక్త ప్రహ్లాద

ఘంటసాల ప్రభుత్వ కళాశాలలో..
- బుర్రా కృష్ణవేణి బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన
- సంగీత కచేరీ
- స్వర్ణలత బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన
- రాజేశ్వరి బృందంతో బుర్రకథ
- టీ రాజు బృందంతో ఫోక్ సాంగ్స్
- జానపద పౌరాణిక పద్య నాటకం బాలనాగమ్మ

కొనుగోలుదారుల సందడితో

## సోనోవిజన్ దసరా సేల్

గుణదల, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): ఈనెల 22 నుంచి జీఎస్టీ తగ్గింపు ధరలతో సోనోవిజన్‌లో అమ్మకాలు నిర్వహిస్తుండటంతో కొనుగోలుదారులు టీవీలు, సెల్‌ఫోన్లు, ఫ్రిజ్‌లు, ఏసీలు, మిక్సీ వంటివి కొనుగోలు చేయడానికి బారులు తీరారు. దీనికి తోడు ఎనికేపాడులో నూతనంగా ప్రారంభించిన సోనోవిజన్ షోరూమ్‌తో పాటు మిగిలిన సోనోవిజన్ షోరూమ్‌లో ప్రతి రూ.2వేల కొనుగోలుపై వినియోగదారులకు స్క్రాచ్ కార్డ్ ఇవ్వడం జరుగుతుంది. ఇందులో రూ.100 నుంచి రూ.లక్ష వరకు తక్షణ నగదు బహుమతిని అందుకునే సౌలభ్యం కల్పించారు. దీంతో కొనుగోలు దారులు సెప్టెంబరు 22 నుంచి వస్తువుల కొనుగోళ్లకు గాను సోనోవిజన్ షోరూమ్‌కు భారీగా తరలివస్తున్నారు. సోనోవిజన్‌లో ఈఎమ్ఐపై కొనుగోలు చేసే వారికి 10 నుంచి 15శాతం వరకు క్యాష్ బ్యాక్ ఆఫర్ ఇస్తుండటంతో వినియోగదారులు మరింత ఆసక్తిగా సోనోవిజన్‌కు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారు. సోనోవిజన్ మేనేజింగ్ పార్టనర్ పొట్లూరి భాస్కరమూర్తి మాట్లాడుతూ ఉదాహరణకు రూ.55వేలున్న 1.5 టన్ను 5 స్టార్ ఏసీపై జీఎస్టీ తగ్గింపు దసరా డిస్కౌంట్ పోను అమ్మేరేటు రూ.41వేలుంటుందని, దానిపై స్క్రాచ్ కార్డ్ స్కీములో రూ.2500 పైన తగ్గింపుతో 38,500కే వస్తుందన్నారు. మళ్లీ దీనిపై క్రెడిట్ కార్డ్ ద్వారా వడ్డీలేని ఈఎమ్ఐలో తీసుకుంటే ఈ ధర కన్నా మరో రూ.4వేలు తగ్గుతుందన్నారు. అలాగే సైడ్ బై సైడ్ రిఫ్రిజిరేటర్‌పై రూ.13,000, ఫ్రంట్‌లోడ్ వాషింగ్ మెషిన్ మీద రూ.7వేలు, మొబైల్స్‌పై రూ.12వేలు, ల్యాప్‌టాప్‌పై రూ.11 వేలు ఇలా మోడల్‌ను బట్టి క్యాష్ బ్యాక్‌లున్నాయన్నారు. క్వాలిటీ ప్రొడక్ట్స్ తక్కువ ధరలు, వినియోగదారులకు క్యాష్‌బ్యాక్ అందించడంలో సోనోవిజన్ ప్రాధాన్యత ఇస్తుందని ఆయన అన్నారు.

# సూపర్‌సిక్స్ హామీలను సూపర్‌హిట్ చేశాం

మచిలీపట్నం టౌన్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన సూపర్ సిక్స్ హామీలను సూపర్‌హిట్ చేశామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. బుధవారం ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఎంపీ వల్లభనేని బాలశౌరితో కలిసి మంత్రి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక మాజీ సీఎం జగన్‌రెడ్డి బ్యాచ్ వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారన్నారు. నిత్యం రోడ్డెక్కి అడ్డగోలుగా మాట్లాడే పేర్నినాని అధికారంలో ఉండగా బందరు పోర్టును ఎందుకు పూర్తి చేయలేదో చెప్పాలన్నారు. అమృత పథకం కింద రావాల్సిన నిధులను వెనక్కి మళ్లించారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తిరిగి తీసుకొచ్చామన్నారు. మునిసిపల్ కార్యాలయ నిర్మాణ పనులను ఐదేళ్ల పాటు నిర్లక్ష్యం చేశారన్నారు. గత ఏడాది బడ్జెట్ ఆమోదించలేదని, ఎంపీ నిధులను వినియోగించకుండా అడ్డుపడటం సిగ్గుచేటన్నారు. చిన్నాపురం బ్రిడ్జి కూలిపోతే నీటి ప్రవాహానికి ఇబ్బంది లేకుండా చేశామన్నారు. విజయవాడ రోడ్డును రూ.2కోట్లతో పునర్నిర్మిస్తున్నామన్నారు. మూడు స్తంభాల సెంటర్ నుంచి రైల్వేస్టేషన్ వరకు 80 అడుగులకు విస్తరించేందుకు కార్యాచరణ చేపట్టామన్నారు. ఖేలో ఇండియా కింద గో సంఘం వద్ద స్టేడియం నిర్మాణానికి రూ.13 కోట్లు తీసుకొస్తే ఆ నిధులను రద్దు చేసి భూములను నాశనం చేశారన్నారు. కుటుంబ వ్యవస్థపై గౌరవం ఉందని, పేర్నినాని చేసిన పాపాలకు మహిళలను అరెస్టు చేయడం ఇష్టం లేదన్నారు. దేవాలయం భూములను తమ సొంతానికి ఎందుకు బదిలీ చేశారన్నారు. పవన్ కల్యాణ్, చంద్రబాబును ఉద్దేశపూర్వకంగా బూతులు తిట్టించారన్నారు. కులాల పేరుతో రాజకీయం చేశారన్నారు. పోతేపల్లిలో గౌడ సోదరులపై వైసీపీ కార్యకర్తలతో దాడి చేయించడం వాస్తవం కాదా అన్నారు. ఎమ్మెల్యే బాలకృష్ణను కాపాడానని చెపుతున్న పేర్నినాని, పేర్నినాని కుటుంబాన్ని ఎవరు కాపాడారో మాట్లాడమంటారా అని ప్రశ్నించారు. సినీ ప్రముఖులను చర్చలకు పిలిపించి గేటు నుంచి నడిపించి దండాలు పెట్టించుకుని ఇప్పుడు డ్రామాలాడుతున్నారన్నారు. ఎంపీ బాలశౌరి మాట్లాడుతూ జనసేన, టీడీపీని ఎవరూ వేరుచేయలేరన్నారు. అమరావతి, పోలవరం ప్రాజెక్టులు పూర్తి కాబోతున్నాయన్నారు. అమరావతి నిర్మాణం పూర్తి కాబోతోందన్నారు. అనకాపల్లిలో మిట్టల్ స్టీల్ ప్లాంట్, కర్నూల్‌లో ఇండస్ట్రియల్ పార్కును పూర్తి చేస్తామన్నారు. పట్టాభి స్మారక భవనం నిర్మించి తీరుతామన్నారు. వైసీపీ కార్పొరేటర్లు అభివృద్ధికి అడ్డుపడుతున్నారని, బడ్జెట్ కూడా మునిసిపాలిటీలో ప్రవేశపెట్టలేదని, నగర ప్రజలు వాస్తవాలు తెలుసుకోవాలన్నారు. డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, మార్కెట్‌యార్డు చైర్మన్ కుంచే నాని, జనసేన నేత మాదివాడ రాము పాల్గొన్నారు.



పింఛను అందజేస్తున్న మంత్రి రవీంద్ర

### కృష్ణాజిల్లాలో 2,35,655 మందికి రూ.102 కోట్ల 26 లక్షల పింఛన్లు

కృష్ణాజిల్లాలో ప్రతినెలా ఎన్టీఆర్ భరోసా పింఛను కింద 2,35,655 మందికి రూ.102 కోట్ల 26 లక్షలు పంపిణీ చేస్తున్నట్టు మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. బుధవారం ఆయన 12వ డివిజన్ నోబుల్ కాలనీలో పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెలలో కొత్తగా 501 మందికి రూ.4వేలు స్పౌస్ పింఛన్లు మంజూరు చేశామన్నారు. ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, మార్కెట్ యార్డు చైర్మన్ కుంచే నాని, ఏపీ ఆక్వా కల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ మెంబరు లంకే నారాయణప్రసాద్, మునిసిపల్ కమిషనర్ బాపిరాజు, టీడీపీ నగరాధ్యక్షుడు లోగిశెట్టి వెంకటస్వామి, టీడీపీ నేత బొమ్మిడి శ్రీరాములు పాల్గొన్నారు.

## మందుగుండు దుకాణాల తనిఖీలు

గుడివాడ రూరల్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): దీపావళి పండుగ వస్తున్న సందర్భంగా మందుగుండు షాపుల నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై చంటిబాబు అన్నారు. బుధవారం మల్లాయిపాలెంలోని క్రాకర్స్ షాపులను పరిశీలించారు. ఓచర్లు, సరుకు ఎంత ఉన్నది, ఓచర్లు ఉన్నవా? లేవా అడిగి తెలుసుకున్నారు. మందుగుండు సామగ్రిలో ఎటువంటి రకాలు ఉన్నాయో నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.





పూలతో అలంకరించిన అమ్మవారి ప్రధాన ఆలయం

## సర్వ వర్ణ శోభితం

ఇంద్రకీలాద్రి : దసరా ఉత్సవాల్లో దేవస్థానం అధికారులు బుధవారం అమ్మవారి ఆలయాన్ని రంగురంగుల పూలతో అలంకరించారు. కర్ణాటక, బెంగళూరు, మైసూరు తదితర ప్రాంతాల నుంచి ఖరీదైన పూలను తీసుకువచ్చారు. అమ్మవారి ప్రధాన ఆలయ ప్రాంగణం మొత్తం తోరణాలు, అలంకరణలతో సుందరంగా అలంకరించారు. ప్రధాన ద్వారం వద్ద రెండు వైపులా శివలింగాకృతిలో ఏర్పాటు చేసిన పూల అలంకరణ భక్తులను ఆకట్టుకునేలా ఉంది.

ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మ బుధవారం మహిషాసురమర్దిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. అమ్మవారికి టీటీడీ అధికారులు సారె సమర్పించారు. ఇంద్రకీలాద్రికి భక్తుల తాకిడి కొనసాగుతోంది. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అమ్మవారిని దర్శించుకోవడానికి భారీగా తరలి వస్తున్నారు.






కమిషనర్, ఈవోలకు పట్టు వస్త్రాలను అందజేస్తున్న సభ్యులు

## తొమ్మిది రోజుల ఆదాయం రూ.3.55 కోట్లు

ఇంద్రకీలాద్రి: దుర్గగుడి దసరా మహోత్సవాలలో ఈనెల 22 నుంచి 30 వరకు తొమ్మిది రోజుల పాటు దేవస్థానానికి రూ 3,55,82,374ల ఆదాయం వచ్చినట్టు ఈవో శీనానాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దర్శన రుసుం రూ.300 టికెట్ల ద్వారా రూ.35,20,800లు, రూ.100టికెట్ల ద్వారా రూ.12,65,700లు, రూ.15 లడ్డు ప్రసాద విక్రయం ద్వారా రూ.32,99,955లు, రూ.100 లడ్డు ప్రసాదం విక్రయం ద్వారా రూ.2,51,51,000 వచ్చినట్టు తెలిపారు. పరోక్ష ప్రత్యేక కుంకుమార్చన సేవ(రూ.3000)ద్వారా రూ.4,50,000లు, టికెట్ రూ.5000 ద్వారా రూ.1.75లక్షలు, చండీ హోమం రూ.4000 రుసుం ద్వారా రూ.1,20,000లు, ప్రత్యేక, పరోక్ష శ్రీచక్ర నవావరణార్చన (రూ.3000) ద్వారా రూ.33 వేలు, ఖడ్గమాలార్చన ద్వారా రూ.3,06,960లు, పుస్తకాలు, ఫొటోలు, కాలెండర్లద్వారా రూ.73,372లు, తలనీలాల సమర్పణ రుసుం ద్వారా రూ.10,92,960, ఇతరత్రా ఆదాయం రూ.93,627లు మేరకు వచ్చినట్లు ఈ.ఓ పేర్కొన్నారు.



## దుర్గమ్మ ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

» టీటీడీ బోర్డు సభ్యులు

ఇంద్రకీలాద్రి, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : దుర్గమ్మ ఆశీస్సులతో రెండు తెలుగు రాష్ట్రాలు సుభిక్షంగా ఉండాలని తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులు సుచిత్రా ఎల్లా, నన్నపనేని సదాశివరావులు అన్నారు. దుర్గగుడిలో జరుగుతున్న దసరా ఉత్సవాలను పురస్కరించుకుని బుధవారం టీటీడీ సభ్యులు సుచిత్రా ఎల్లా, నన్నపనేని సదాశివరావు, టి.జానకి దేవి, ఎ.రంగశ్రీలు దుర్గమ్మకు టీటీడీ తరఫున పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా దేవదాయశాఖ కమిషనర్ కె.రామచంద్రమోహన్, దుర్గగుడి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో శీనానాయక్, అర్చకులు రంగావర్ఘుల శ్రీనివాసశాస్త్రి తదితరులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి సారె సమర్పించారు. అమ్మవారి దర్శనానంతరం వేద పండితులు వేదఆశీస్సులు.. అర్చకులు శ్రీనివాస శాస్త్రి సభ్యులకు అమ్మవారి లడ్డూ ప్రసాదం అందజేశారు. అనంతరం సుచిత్రా ఎల్లా, నన్నపనేని సదాశివరావులు మీడియా పాయింట్‌లో మాట్లాడుతూ, అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించటం ఆనందంగా ఉందన్నారు. అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలన్నారు. ప్రజలందరికీ ఆయురారోగ్య, ఐశ్వర్యాలు ప్రసాదించమని అమ్మవారిని ప్రార్థించినట్టు తెలిపారు. అమ్మవారి కృప అందరిపైనా ఉండాలని ఆకాంక్షించారు. హైటెక్ సిటీ తరహాలో క్వాంటమ్ వ్యాలీ అభివృద్ధి చెందాలని, ముఖ్యమంత్రికి శక్తి సామర్థ్యాలు ప్రసాదించాలని అమ్మవారిని కోరినట్టు తెలిపారు.



## 'స్టాటిక్' తెప్పోత్సవం

# విహారానికి బ్రేక్

» పూజలకు మాత్రమే అనుమతి

విజయవాడ, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి) : విజయదశమి రోజున సాయంత్రం దుర్గాఘాట్‌లో జరిగే తెప్పోత్సవానికి పాక్షికంగా బ్రేక్ పడింది. తెప్పోత్సవంలో చివరి ఘట్టంగా సాగే నదీ విహారానికి అనుమతి ఇవ్వలేమని జలవనరుల శాఖ అధికారులు తేల్చి చెప్పారు. దీనికి సంబంధించి శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి ఆలయ అధికారులకు లేఖ రాశారు. తెప్పోత్సవంపై సందిగ్ధత ఉన్నప్పటికీ ఆలయ అధికారులు మాత్రం ఘాట్‌లో హంస వాహనాన్ని విద్యుత్ దీపాల అలంకరణ చేయించారు. మూడు రోజులుగా ప్రకాశం బ్యారేజీకి వరద ప్రవాహం కొనసాగుతోంది. బుధవారం సాయంత్రం నాటికి బ్యారేజీకి 6లక్షల క్యూసెక్కుల వరద వస్తోంది. పులిచింతల ప్రాజెక్టు నుంచి ఉదయం 4లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. సాయంత్రానికి పులిచింతల నుంచి వచ్చే నీటి పరిమాణం 3లక్షల క్యూసెక్కులకు చేరుకుంది. ఎగువ నుంచి వచ్చే వరద ప్రవాహాన్ని బట్టి నిర్ణయం తీసుకోవాలని అధికారులు భావిస్తున్నారు. వరద ప్రవాహం ఈవిధంగానే ఉంటే స్టాటిక్ పద్ధతిలో తెప్పోత్సవం నిర్వహించాలని యోచిస్తున్నారు. అంటే గడచిన ఏడాది మాదిరిగానే హంస వాహనంపై శ్రీ గంగా, పార్వతి సమేత మల్లేశ్వరస్వామి వారి ఉత్సవమూర్తులను ఉంచి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. నీటి ఉధృతికి హంస వాహనం కదలకుండా తాళ్లతో కట్టేస్తారు. ఆ తర్వాత కనకదుర్గా నగర్ నుంచి ఉత్సవమూర్తులను ఊరేగింపుగా దుర్గాఘాట్‌కు తీసుకొస్తారు. ఆ తర్వాత వాహనం ఎక్కిస్తారు. పూజలు పూర్తయిన తర్వాత జరిగే విహారం మాత్రం చేయరు. నదీ విహారం నిలుపుదల ఖాయమైన నేపథ్యంలో స్టాటిక్ పూజలు నిర్వహించాలని భావిస్తున్నారు. గురువారం మధ్యాహ్నం నాటి పరిస్థితులను బట్టి తుది నిర్ణయం ఉంటుందని అర్చక వర్గాలు చెబుతున్నాయి. ఒకవేళ వరద ప్రవాహం పెరిగితే కనకదుర్గా నగర్ నుంచి ఉత్సవమూర్తులను ఊరేగింపుగా తీసుకెళ్లి దుర్గాఘాట్‌లో పూజలు చేయాలన్న ప్రణాళికను సిద్ధం చేశారు.



## వరద.. వణుకు

(7వ పేజీ తరువాయి)

రాకపోకలు నిలిచిపోయే ప్రమాదం ఉంది. ఇదే జరిగితే బందరు రోడ్డుపై ట్రాఫిక్ ప్రభావం పడే అవకాశం ఉంటుంది.

### ఇళ్లలోకి ఊట నీరు

బ్యారేజీ దిగువన పద్మావతి ఘాట్ నుంచి రామలింగేశ్వరనగర్ వరకు కృష్ణా రీటెయినింగ్ వాల్ వెంబడి ఉంటున్న ప్రాంతాలలో వరద ప్రమాదం లేకున్నా.. భూమిలో నుంచి ఊట నీరు వస్తోంది. రామలింగేశ్వరనగర్, తారకరామా నగర్, కృష్ణలంక, రణదివెనగర్ తదితర ప్రాంతాలలో ఊట ఇళ్లలోకి చేరుతోంది. ఇదే సందర్భంలో కృష్ణానదిలో కలిసే మురుగునీటి కాల్వలను కూడా నిలుపుదల చేయటం వల్ల మురుగునీరు భారీగా ఈ ప్రాంతాలకు వస్తోంది. కార్పొరేషన్ అధికారులు మోటార్లను ఉపయోగించి మురుగు నీటిని తోడి కృష్ణానదిలోకి వదులుతున్నారు. గతంలో మూడు సార్లు భారీ వరదలు వచ్చినప్పటికీ ఈ కృష్ణా రీటెయినింగ్ వాల్ కృష్ణలంక, రాణిగారితోట, రామలింగేశ్వరనగర్ ప్రాంతాల వారికి వరద రాకుండా అడ్డుకుంది. ఈ దఫా మాత్రం ఊట వస్తోంది. ఈ సమస్యపై కూడా కార్పొరేషన్, ఇరిగేషన్ అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

### మినుము, పసుపు పంటలకు తీరని నష్టం

కృష్ణానదికి వరదల కారణంగా జిల్లాలో 2,171 మంది రైతులకు చెందిన 1451.48 హెక్టార్లలో వాణిజ్య పంటలు నీటిలో మునిగినట్లు ఉద్యానశాఖ అధికారులు ప్రాథమిక నివేదికను ప్రభుత్వానికి పంపారు. తోట్లవల్లూరు మండలంలో కందపంట నెలా, రెండు నెలల్లో చేతికివచ్చే సమయంలో, అంతర పంటగా మిముమును ఇప్పటికే సాగు చేశామని, మినుముపైరు పూర్తిస్థాయిలో నీటమునగడంతో ఆ పైరు పూర్తిగా కుళ్లిపోతుందని రైతులు చెబుతున్నారు. మోపిదేవి మండలం కే-కొత్తపాలెం, బొబ్బర్లంక, మోపిదేవివార్పు తదితర గ్రామాల్లోని వాణిజ్య పంటలు, కూరగాయల తోటలు నీటిలోనే ఉండిపోయాయి.



## రూ.10 లక్షల సొంత నిధులతో రోడ్డుకు మరమ్మతులు

(7వ పేజీ తరువాయి)

కేటాయించారు. ఈ పనులను పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెదసనగల్లు గ్రామాభివృద్ధితో పాటు మొవ్వ మండలంలో వీరేంద్ర చేస్తున్న సేవా కార్యక్రమాలు పలువురికి స్ఫూర్తిదాయకం అన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ ముందుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ లింగమనేని రామలింగేశ్వరరావు, కూటమి నాయకులు వీరంకి తులసీదాస్, తాతా దుర్గాప్రసాద్, తాతా ప్రభాకరరావు, యార్లగడ్డ శ్రీనివాసరావు, వీర్ల నరేష్ పాల్గొన్నారు.

## పేదవాడికి ఆసరా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు

కూచిపూడి, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): పేదవాడికి భరోసా కల్పిస్తూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛన్ల విధానాన్ని అమలు చేస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నది కూటమి ప్రభుత్వమని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. నూతనంగా మంజూరైన వితంతు పింఛన్లను కూచిపూడిలో బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా కూచిపూడిలో రహదారి పక్కన నివాసం ఉంటున్న చెంచుల కులస్థులు నివేశనాస్థలాల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ రామలింగేశ్వరరావు పాల్గొన్నారు.



కూచిపూడిలో వితంతువులకు పింఛన్ అందిస్తున్న ఎమ్మెల్యే కుమార్ రాజా

**బ్రాయిలర్ ధరలు**

| అమరావతి | (రూ.లలో) |
|---|---|
| బ్రాయిలర్ బర్డ్ | 127, 136, 147 |
| చికెన్ విత్ స్కిన్ | 242 |
| చికెన్ స్కిన్‌లెస్ | 252 |

నెక్ కోడిగుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ. 525

## జీఎస్టీ తగ్గింపుతో సామాన్యుడికి మేలు

గుడివాడ, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి) : జీఎస్టీ తగ్గింపుతో పేద, మధ్య తరగతి వర్గాలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ గిఫ్ట్ అని ఎమ్మెల్యే వెనిగండ్లరాము అన్నారు. బుధవారం స్థానిక పురపాలక సంఘం కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని జీఎస్టీ తగ్గింపు వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ ముద్రించిన కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. జనసేన ఇన్‌చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్, రాష్ట్ర పన్నుల శాఖ అడిషనల్ కమిషనర్ బాలాజీ బాబు,అసిస్టెంట్ కమిషనర్ జగదీష్‌బాబు, డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ సునీత, రామస్వామి, పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే వెనిగండ్ల

# మహిషాసురమర్దినిగా దుర్గమ్మ

గుడివాడ, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి) : స్థానిక భీమేశ్వరస్వామి దేవస్థానంలో అమ్మవారు మహాకాళీకాదేవి అలంకారంలో దర్శనమిచ్చారు.**గుడివాడ రూరల్** : చిన ఎరుకపాడులో వేంచేసి ఉన్న అష్టలక్ష్మీ ఆలయంలో అమ్మవారు మహిషాసురమర్దినిగా భక్తులకు దర్శనమిచ్చారు. **కూచిపూడి** : కూచిపూడిలోని దేవాలయాల్లో అమ్మవారు మహిషాసుర మర్దినిగా భక్తులకు దర్శనమిచ్చారు. **పామర్రు** : శివాలయంలో అమ్మవారు బుధవారం మహిషాసుర మర్దని అలంకారంలో దర్శనమిచ్చారు. అమ్మవారికి ప్రభుత్వం తరపున ఎమ్మెల్యే వర్లకుమార్‌రాజా పట్టు వస్త్రాలను సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. **పెదపారుపూడి:** వెంట్రప్రగడలోని నామేశ్వరస్వామి దేవాలయంలో అమ్మవారు రాజరాజేశ్వరీ దేవిగా దర్శనమిచ్చారు. **గుడ్లవల్లేరు:** కొండాలమ్మ మహిషాసురమర్ధనీదేవిగా దర్శనమిచ్చారు. **తోట్లవల్లూరు** :భ్రమరాంబచెన్నమల్లిఖార్జునస్వామి దేవస్థానంలో మహిషాసురమర్ధనీదేవిగా దర్శనమిచ్చారు.




పెద్ద శివాలయంలో..



చిన్న శివాలయంలో..



గుడ్లవల్లేరులో..



గుడివాడలో..



గుడివాడరూరల్‌లో..



కూచిపూడిలో..



పెదపారుపూడిలో..



పామర్రులో..



తోట్లవల్లూరులో..



















దసరా
శరన్నవరాత్రి మహోత్సవాలు 2025



## సర్వ వర్ణ శోభితం

ఇంద్రకీలాద్రి : దసరా ఉత్సవాల్లో దేవస్థానం అధికారులు బుధవారం అమ్మవారి ఆలయాన్ని రంగురంగుల పూలతో అలంకరించారు. కర్ణాటక, బెంగళూరు, మైసూరు తదితర ప్రాంతాల నుంచి ఖరీదైన పూలను తీసుకువచ్చారు. అమ్మవారి ప్రధాన ఆలయ ప్రాంగణం మొత్తం తోరణాలు, అలంకరణలతో సుందరంగా అలంకరించారు. ప్రధాన ద్వారం వద్ద రెండు వైపులా శివలింగాకృతిలో ఏర్పాటు చేసిన పూల అలంకరణ భక్తులను ఆకట్టుకునేలా ఉంది.

పూలతో అలంకరించిన అమ్మవారి ప్రధాన ఆలయం



ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మ బుధవారం మహిషాసురమర్దిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. అమ్మవారికి టీటీడీ అధికారులు సారె సమర్పించారు. ఇంద్రకీలాద్రికి భక్తుల తాకిడి కొనసాగుతోంది. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అమ్మవారిని దర్శించుకోవడానికి భారీగా తరలి వస్తున్నారు.







కమిషనర్, ఈఈవోలకు పట్టు వస్త్రాలను అందజేస్తున్న సభ్యులు

## దుర్గమ్మ ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

» టీటీడీ బోర్డు సభ్యులు

ఇంద్రకీలాద్రి, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : దుర్గమ్మ ఆశీస్సులతో రెండు తెలుగు రాష్ట్రాలు సుభిక్షంగా ఉండాలని తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులు సుచిత్రా ఎల్లా, నన్నపనేని సదాశివరావులు అన్నారు. దుర్గగుడిలో జరుగుతున్న దసరా ఉత్సవాలను పురస్కరించుకుని బుధవారం టీటీడీ సభ్యులు సుచిత్రా ఎల్లా, నన్నపనేని సదాశివరావు, టి.జానకిదేవి, ఎ.రంగశ్రీలు దుర్గమ్మకు టీటీడీ తరపున పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా దేవదాయశాఖ కమిషనర్ కె.రామచంద్రమోహన్, దుర్గగుడి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో శీనానాయక్, అర్చకులు రంగావఝ్జల శ్రీనివాసశాస్త్రి తదితరులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి సారె సమర్పించారు. అమ్మవారి దర్శనానంతరం వేద పండితులు వేదఆశీస్సులు.. అర్చకులు శ్రీనివాస శాస్త్రి సభ్యులకు అమ్మవారి లడ్డూ ప్రసాదం అందజేశారు. అనంతరం సుచిత్రా ఎల్లా, నన్నపనేని సదాశివరావులు మీడియా పాయింట్‌లో మాట్లాడుతూ, అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించటం ఆనందంగా ఉందన్నారు. అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలన్నారు. ప్రజలందరికీ ఆయురారోగ్య, ఐశ్వర్యాలు ప్రసాదించమని అమ్మవారిని ప్రార్థించినట్టు తెలిపారు. అమ్మవారి కృప అందరిపైనా ఉండాలని ఆకాంక్షించారు. హైటెక్ సిటీ తరహాలో క్వాంటమ్ వ్యాలీ అభివృద్ధి చెందాలని, ముఖ్యమంత్రికి శక్తి సామర్థ్యాలు ప్రసాదించాలని అమ్మవారిని కోరినట్టు తెలిపారు.

### దుర్గమ్మకు సారె సమర్పించిన ఉత్సవ కమిటీ

ఇంద్రకీలాద్రి : దసరా ఉత్సవాల్లో భాగంగా బుధవారం మహిషాసుర మర్దినీ అలంకారంలో దర్శనమిచ్చిన కనకదుర్గమ్మకు దుర్గగుడి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ), పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్‌తో కలిసి దసరా ఉత్సవ కమిటీ సభ్యులు సారె సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చైర్మన్ దసరా ఏర్పాట్లపై ఉత్సవ కమిటీ సభ్యులతో మాట్లాడారు.

## తొమ్మిది రోజుల ఆదాయం రూ.3.55 కోట్లు

ఇంద్రకీలాద్రి: దుర్గగుడి దసరా మహోత్సవాలలో ఈనెల 22 నుంచి 30 వరకు తొమ్మిది రోజుల పాటు దేవస్థానానికి రూ 3,55,82,374ల ఆదాయం వచ్చినట్లు ఈవో శీనానాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దర్శన రుసుం రూ.300 టికెట్ల ద్వారా రూ.35,20,800లు, రూ.100టికెట్ల ద్వారా రూ.12,65,700లు, రూ. 15 లడ్డు ప్రసాద విక్రయం ద్వారా రూ.32,99,955లు, రూ.100 లడ్డు ప్రసాదం విక్రయం ద్వారా రూ.2,51,51,000 వచ్చినట్లు తెలిపారు. పరోక్ష ప్రత్యేక కుంకుమార్చన సేవ(రూ.3000)ద్వారా రూ.4,50,000లు, టికెట్ రూ.5000 ద్వారా రూ.1.75లక్షలు, చండీ హోమం రూ.4000 రుసుం ద్వారా రూ.1,20,000లు, ప్రత్యేక, పరోక్ష శ్రీచక్ర నవావరణార్చన (రూ.3000) ద్వారా రూ.33 వేలు, ఖడ్గ మాలార్చన ద్వారా రూ.3,06,960లు, పుస్తకాలు, ఫొటోలు, కాలెండర్ల ద్వారా రూ.73,372లు, తలనీలాల సమర్పణ రుసుం ద్వారా రూ.10,92,960, ఇతరత్రా ఆదాయం రూ.93,627లు మేరకు వచ్చినట్లు ఈ.ఓ పేర్కొన్నారు.



హైకోర్టు జడ్జి జస్టిస్ శ్రీనివాస్ కుటుంబసభ్యులకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఆలయ అర్చకులు



మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు



ఆయుధ పూజలో కమిషనర్ ఎస్వీ రాజశేఖర్‌బాబు దంపతులు

## ఏఆర్‌లో ఆయుధపూజ

విజయవాడ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : మహర్నవమి సందర్భంగా సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్ కార్యాలయంలో బుధవారం ఆయుధ పూజ నిర్వహించారు. కార్యక్రమానికి పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు దంపతులు హాజరయ్యారు. ఆయుధాలతోపాటు వాహనాలకు పూజలు చేశారు. కార్యక్రమంలో డీసీపీలు సరిత, తిరుమలేశ్వరరెడ్డి, ఉదయరాణి, ప్రసాద్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా అన్ని పోలీస్‌స్టేషన్లలో ఆయుధ పూజలను స్టేషన్ హౌస్ ఆఫీసర్లు నిర్వహించారు.



కనకదుర్గమ్మకు సారె సమర్పించిన దసరా ఉత్సవ కమిటీ సభ్యులు

## దుర్గమ్మ సేవలో ప్రముఖులు

ఇంద్రకీలాద్రి, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : మహిషాసుర మర్దిని అలంకారంలో దర్శనం ఇచ్చిన కనకదుర్గమ్మను పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. దర్శనం అనంతరం వేద పండితులు వారికి వేద ఆశీస్సులు, అమ్మవారి చిత్రపటం, లడ్డూ ప్రసాదం, శేషవస్త్రం అందచేశారు. అమ్మవారిని దర్శించుకున్నవారిలో ఏపీ హైకోర్టు జడ్జి వి.శ్రీనివాస్, మండపేట ఎమ్మెల్యే, అంచనాల సంఘం (ఎస్టిమేట్స్ కమిటీ) చైర్మన్ వేగుళ్ల జోగేశ్వరరావు, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి రామ్ తదితరులు ఉన్నారు.



చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

### అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్టే..

- సినీనటుడు రాజేంద్రప్రసాద్



లబ్బీపేట : అమ్మ దయ ఉంటే అన్ని ఉన్నట్లేనని సినీనటుడు రాజేంద్రప్రసాద్ అన్నారు. దుర్గమ్మ దయవల్లే తాను ఈ స్థాయిలో ఉన్నానన్నారు. 15సంవత్సరాల నుంచి భవాని మాలాధారణ చేస్తున్నానని ఎంతో మంచి జరిగిందని తెలిపారు.

## నేడు దుర్గగుడిలో వీఐపీ దర్శనాలు లేవు

» ఈవో శీనానాయక్

ఇంద్రకీలాద్రి, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): గురువారం అమ్మవారిని దర్శించుకునే వీఐపీలకు దర్శనాలు రద్దు చేసినట్టు దేవస్థానం ఈవో వీకే శీనానాయక్ తెలిపారు. బుధవారం రాత్రి మీడియా పాయింట్‌లో మాట్లాడుతూ, కృష్ణానది ఉధృతి వలన అమ్మవారి తెప్పోత్సవం, జలవిహారం కార్యక్రమాలను రద్దు చేసినట్టు చెప్పారు. శివాలయం నుంచి దుర్గాఘాట్ వరకు ఊరేగింపుగా వెళ్లి శాస్త్రోక్తంగా జరపవలసిన కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. గురువారం ఉదయం నిర్వహించే పూర్ణాహుతితో దసరా ఉత్సవాలు పరిసమాప్తమవుతాయని ఆయన పేర్కొన్నారు. అమ్మవారి దర్శనానికి భవానీ దీక్షాధారులు అధికంగా తరలివస్తున్నందున గురువారం వీఐపీ, ప్రోటోకాల్ దర్శనాలను రద్దు చేసినట్టు వివరించారు. భక్తుల రద్దీ రీత్యా గురువారం తెల్లవారుజామున 2 గంటల నుంచే దర్శనానికి అనుమతి ఇస్తామన్నారు. క్యూలలో భక్తులందరికీ ఉచిత ప్రసాదం పంపిణీ చేయనున్నట్టు తెలిపారు.



## వరద.. వణుకు

(7వ పేజీ తరువాయి)

రాకపోకలు నిలిచిపోయే ప్రమాదం ఉంది. ఇదే జరిగితే బందరు రోడ్డుపై ట్రాఫిక్ ప్రభావం పడే అవకాశం ఉంటుంది.

### ఇళ్లలోకి ఊట నీరు

బ్యారేజీ దిగువన పద్మావతి ఘాట్ నుంచి రామలింగేశ్వరనగర్ వరకు కృష్ణా రీటెయినింగ్ వాల్ వెంబడి ఉంటున్న ప్రాంతాలలో వరద ప్రమాదం లేకున్నా.. భూమిలో నుంచి ఊట నీరు వస్తోంది. రామలింగేశ్వరనగర్, తారకరామా నగర్, కృష్ణలంక, రణదివెనగర్ తదితర ప్రాంతాలలో ఊట ఇళ్లలోకి చేరుతోంది. ఇదే సందర్భంలో కృష్ణానదిలో కలిసే మురుగునీటి కాల్వలను కూడా నిలుపుదల చేయటం వల్ల మురుగునీరు భారీగా ఈ ప్రాంతాలకు వస్తోంది. కార్పొరేషన్ అధికారులు మోటార్లను ఉపయోగించి మురుగు నీటిని తోడి కృష్ణానదిలోకి వదులుతున్నారు. గతంలో మూడు సార్లు భారీ వరదలు వచ్చినప్పటికీ ఈ కృష్ణా రీటెయినింగ్ వాల్ కృష్ణలంక, రాణిగారి తోట, రామలింగేశ్వరనగర్ ప్రాంతాల వారికి వరద రాకుండా అడ్డుకుంది. ఈ దఫా మాత్రం ఊట వస్తోంది. ఈ సమస్యపై కూడా కార్పొరేషన్, ఇరిగేషన్ అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

### మినుము, పసుపు పంటలకు తీరని నష్టం

కృష్ణానదికి వరదల కారణంగా జిల్లాలో 2,171 మంది రైతులకు చెందిన 1451.48 హెక్టార్లలో వాణిజ్య పంటలు నీటిలో మునిగినట్లు ఉద్యానశాఖ అధికారులు ప్రాథమిక నివేదికను ప్రభుత్వానికి పంపారు. తోట్లవల్లూరు మండలంలో కందపంట నెలా, రెండు నెలల్లో చేతికివచ్చే సమయంలో, అంతర పంటగా మిముమును ఇప్పటికే సాగు చేశామని, మినుముపైరు పూర్తిస్థాయిలో నీటమునగడంతో ఆ పైరు పూర్తిగా కుళ్లిపోతుందని రైతులు చెబుతున్నారు. మోపిదేవి మండలం కే-కొత్తపాలెం, బొబ్బర్లంక, మోపిదేవివార్పు తదితర గ్రామాల్లోని వాణిజ్య పంటలు, కూరగాయల తోటలు నీటిలోనే ఉండిపోయాయి.


## రూ.10 లక్షల సొంత నిధులతో రోడ్డుకు మరమ్మతులు

(7వ పేజీ తరువాయి)

కేటాయించారు. ఈ పనులను పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెదసనగల్లు గ్రామాభివృద్ధితో పాటు మొవ్వ మండలంలో వీరేంద్ర చేస్తున్న సేవా కార్యక్రమాలు పలువురికి స్ఫూర్తిదాయకం అన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ ముందుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ లింగమనేని రామలింగేశ్వరరావు, కూటమి నాయకులు వీరంకి తులసీదాస్, తాతా దుర్గాప్రసాద్, తాతా ప్రభాకర రావు, యార్లగడ్డ శ్రీనివాసరావు, వీర్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న వరద ఉధృతి

అవనిగడ్డ రూరల్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : దివిసీమను కృష్ణమ్మ వణికిస్తోంది. పులిగడ్డ ఆక్విడెక్ట్ వద్ద వరద ప్రవాహం కొనసాగుతుంది. సుమారు 20అడుగుల మేర వరద ప్రవహిస్తోంది. భూముల్లో సాగవుతున్న ఉద్యాన పంటలు నీట మునిగాయి. కరకట్ట దిగువన నిర్వాసితుల గృహాల్లోకి నీరు చేరింది. వేకనూరు, దక్షిణ చిరువోలులంక పంట భూముల్లో కృష్ణమ్మ ప్రవేశించింది. అధికార యంత్రాంగం అప్రమత్తమయ్యారు. పాత ఎడ్లంక వద్ద నదీ ప్రవాహం కొనసాగుతుండటంతో గ్రామస్థులు పడవల్లో రాకపోకలు కొనసాగిస్తున్నారు. అలాగే పులిగడ్డ పంచాయతీ పరిధిలోని పల్లెపాలెం, రేగుల్లంక వరద బాధితులకు మూడు రోజులు సర్పంచ్ దాసరి విజయ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి అనిత, ఉపసర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు భోజనాలు ఏర్పాటు చేశారు.



చల్లపల్లి మండలం వెలివోలు వద్ద నీటిముంపులో కూరగాయలు, అరటి తోటలు

### నీటిలోనే వాణిజ్య పంటలు

చల్లపల్లి: కృష్ణానదిలో వరద ప్రవాహం నిలకడగా కొనసాగుతుండటంతో వాణిజ్య పంటలు ముంపులోనే ఉన్నాయి. చేతికందివచ్చిన పంటలు ఏమేరకు మిగులుతాయోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. చల్లపల్లి మండల పరిధిలోని రాముడుపాలెం, నాదెళ్లవారిపాలెం, నడకుదురు, నిమ్మగడ్డ, వెలివోలు కరకట్ట దిగువన పంటపొలాలు నీటిలో ఉన్నాయి. మండలంలోని 502 ఎకరాల్లో వాణిజ్యపంటలు ముంపునకు గురైనట్లు ఉద్యానశాఖ అధికారులు ప్రాథమికంగా నివేదిక అందజేశారు. పసుపు, అరటి, కంద, కూరగాయల తోటలుముంపులో చిక్కుకున్నాయి.నాగాయలంక రేవులో ఉధృతంగా వరద నీరు ప్రవాహం

నాగాయలంక: నాగాయలంక రేవులో వరద ఉధృతి పెరుగుతోంది. బుధవారానికి శ్రీరామపాదక్షేత్రంలోని పుష్కరఘాట్‌కు భారీగా నీరు చేరింది. చినకరకట్ట కింద ఉన్న గృహాలు, రొయ్యల కంపెనీలు, కోళ్ల ఫారాలు చుట్టూ వరద చేరుతోంది. దీంతో నాగాయలంక జడ్పీ పాఠశాలలోని పునరావాస కేంద్రం ఏర్పాటు చేసి 27 కుటుంబాలకు రెవెన్యూ అధికారులు ఆశ్రయం కల్పిస్తున్నారు.

వరద ఉధృతంగా ప్రవహించటం గ్రామాలకు శాపంగా మారింది. ఎదురుమొండి నుంచి గొల్లమంద వయా జింకపాలెం వరకు అధికారులు వరద కోతకు గురి కాకుండా నెల రోజుల కిందట తాత్కాలిక రహదారిని నిర్మించారు. ఈ రహదారి



ఆక్విడెక్ట్‌ను తాకుతూ ప్రవహిస్తున్న వరద నీరు

పొడగునా విద్యుత్ లైనును ఏర్పాటు చేశారు. ఇటీవల వస్తోన్న భారీ వరదలకు 8 విద్యుత్ స్తంభాలు రహదారి కోతకు గురై నదిలో కూలాయి. దీంతో మంగళవారం మధ్యాహ్నం నుంచి విద్యుత్ సరఫరా లేకపోవటంతో దీంతో గొల్లమంద, జింకపాలెం, నాచుగుంట గ్రామాలు అంధకారంలోనే ఉండిపోయాయి. వరద తగ్గితేనేగాని విద్యుత్ పునరుద్ధరణ పనులను చేపట్టలేని పరిస్థితులు నెలకొన్నాయి.

### పరామర్శ

అవనిగడ్డ: వరదల కారణంగా నిరాశ్రయలై అవనిగడ్డ పునరావాస శిబిరంలో తలదాచుకుంటున్న ఎడ్లంక వాసులను అవనిగడ్డ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఎడ్లంక వాసులు వరదల కారణంగా తమ ఇళ్లు నదిలో కలసిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేయగా, ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించాలరు. వైద్య శిబిరాన్ని సందర్శించి అనంతరం రెవెన్యూ సిబ్బందిని కలసి ఎడ్లంక వాసుల పరిస్థితి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. టీడీపీ నేతలు పరుచూరి దుర్గా ప్రసాద్, కొల్లూరి వాసు, దిరిశం బాల కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

**బ్రాయిలర్ ధరలు**

| అమరావతి | (రూ.లలో) |
|---|---|
| బ్రాయిలర్ బర్డ్ | 127, 136, 147 |
| చికెన్ విత్ స్కిన్ | 242 |
| చికెన్ స్కిన్‌లెస్ | 252 |

నెక్ కోడిగుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ. 525

## వృద్ధుల సలహాలు సమాజ నిర్మాణానికి దోహదం



మచిలీపట్నం టౌన్, అక్టోబరు 01 (ఆంధ్రజ్యోతి) : వృద్ధుల అనుభవాలు, సలహాలు సమాజ నిర్మాణానికి దోహదపడతాయని జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ అన్నారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లోని సమావేశపు మందిరంలో బుధవారం వృద్ధుల ఆశ్రమ నిర్వాహకులను సత్కరించారు. వయోవృద్ధుల పోషణ సంక్షేమ చట్టం వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఏడీ కామరాజు, అధ్యక్షుడు గంగాధరరావు పాల్గొన్నారు. గన్నవరం పుణ్య చారిటీస్ అధినేత విజయభూషణ్ పణికుమార్, అన్నపూర్ణ వృద్ధాశ్రమం సుశీలలను సత్కరించారు.

## జీఎస్టీ తగ్గింపుతో అన్నివర్గాలకు ప్రయోజనం

పెడన రూరల్, అక్టోబరు 1 (ఆంధ్ర జ్యోతి ) : పన్నులభారం తగ్గితే ప్రజలలో కొనుగోలు శక్తి పెరుగుతుందని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. పెనుమల్లిలో సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ కార్యక్రమం నిర్వహించారు. ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఎక్కడైనా ప్రభుత్వాలు పన్నుల భారం పెంచుతారేగాని, తగ్గించిన దాఖలాలు లేవన్నారు. ప్రధాని మోదీ పన్నుల భారీం తగ్గించి జీవన ప్రమాణాల పెంపునకు కృషిచేస్తున్నారన్నారు. జీఎస్టీలో తగ్గించిన వివరాలను గుడివాడ డీటీవో రంగమణి తెలిపారు. ఎంపీడీవో అరుణ కుమారి, ఊచా వెంకయ్య, ఏవో సజ్జా జెన్ని, జెడ్పీటీసీ సభ్యుడు అర్జా నగేష్, శీరం ప్రసాద్, అంకెం వీర వెంకటేశ్వరరావు, రాంబాబు, గంధం గోపాలకృష్ణ పాల్గొన్నారు.

**చల్లపల్లి** : జీఎస్టీ తగ్గింపుతో అన్నివర్గాలకు ప్రయోజనం కలుగుతుందని కమర్షియల్ ట్యాక్స్ డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ మన్నెం స్వరూపరాణి అన్నారు. యార్లగడ్డ రైతుసేవా కేంద్రం వద్ద అవగాహన సదస్సు నిర్వహించారు. ఏవో కె.మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన ఎంపీడీవో ఎం.ఎం.ఆనందకుమారి, ఉద్యాన శాఖ అధికారిణి జె.కీర్తి, కార్యదర్శి సి.హెచ్.శ్రీనివాసరావు, వీఏఏ బి.సత్యదేవ్, రైతులు పాల్గొన్నారు. ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు.

**కోడూరు:** వ్యవసాయ పరికరాలపై జీఎస్టీ తగ్గించి ప్రభుత్వం రైతుకు చేయూతనందిస్తుందని మచిలీపట్నం జీఎస్టీ అధికారిణి ఎం.స్వరూప తెలిపారు. సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని కోడూరు రైతు సేవా కేంద్రం వద్ద నిర్వహించారు. ఏవో ఎం.శ్రీధర్, వెటర్నీ డాక్టర్ రోహిత్, పాల్గొన్నారు.

**గూడూరు** : మల్లవోలులో పశుసంవర్ధక శాఖ, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జీఎస్టీ తగ్గడం వల్ల పాడి రైతులకు కలిగే ఉపయోగాలను ప్రత్యేక అధికారి డాక్టర్ భూపాల్‌రెడ్డి రైతులకు వివరించారు. పశుసంవర్ధక శాఖాధికారి డాక్టర్ నరసింహులు మాట్లాడుతూ, పాలు,పాల ఉత్పత్తులపై జీఎస్టీ పూర్తిగా తీసివేశారన్నారు. మండల వ్యవసాయాధికారి జి. శివరామకృష్ణ, మల్లవోలు పశుసంవర్ధక శాఖాధికారి వెంకట్రావు, పాల్గొన్నారు.


**మచిలీపట్నం టౌన్** : దుకాణాల్లో పాత జీఎస్టీ రేట్లతో అమ్మితే చర్యలు తప్పవని విజయవాడ కమర్షియల్ ట్యాక్స్ జాయింట్ కమిషనర్ కల్పన హెచ్చరించారు. బుధవారం ఆర్ అండ్‌బీ అతిథిగృహంలో కల్పన మీడియాతో మాట్లాడారు. కిరాణా సామగ్రి, నిత్యావసర వస్తువులు 13 శాతం రేట్లు తగ్గాయన్నారు. ఎలక్ట్రిక్ పరికరాలపై గణనీయంగా తగ్గిందన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ సౌమ్య పాల్గొన్నారు.



పెడన రూరల్‌లో..



అవనిగడ్డరూరల్‌లో..



కోడూరులో..



అవనిగడ్డలో..



నాగాయలంకలో..



చల్లపల్లిలో..



గూడూరులో..



మచిలీపట్నంలో..

# మహిషాసురమర్దినీ నమోస్తుతే..

పెడన రూరల్, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి ): దేవీ శరన్నవరాత్రుల్లో భాగంగా ఉరివి పార్వతీ సమేత సోమేశ్వరస్వామి ఆలయంలో మహిషాసుర మర్దనిగా అమ్మవారిని అలంకరించారు. మడకలోని గంగాపార్వతీ సమేత భోగలింగేశ్వరస్వామి ఆలయంలో, చెన్నూరులోని గంగా పార్వతీ సమేత నారాద లింగేశ్వరస్వామి, ఉప్పలకలవగుంట, నడుపూరు, నందిగం, లంకలకలవగుంట, బల్లిపర్రు, చోడవరం శివాలయాలలో అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**అవనిగడ్డ రూరల్:** మండలంలోని దేవాలయాల్లో అమ్మవారు మహిషాసుర మర్ధినిగా భక్తులకు దర్శనమిచ్చారు. పులిగడ్డలోని కనకదుర్గమ్మ ఆలయంలో, వేకనూరు అంకాలమ్మ తల్లి ఆలయంలోని అమ్మవారిని భక్తులకు దర్శనమిచ్చారు.

**కోడూరు:** విశ్వనాథపల్లి - మందపాకలలో అద్దంకి నాంచారమ్మ, కోడూరు - నరసింహాపురంలో కనకదుర్గమ్మ, కోడూరులోని గంగానమ్మ అమ్మవార్లు మహిషాసుర మర్దినిగా భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు ఆయుధ పూజలు నిర్వహించారు.

**మోపిదేవి:** పెదకళ్లేపల్లి శ్రీ దుర్గానాగేశ్వరస్వామి ఆలయం, కొక్కిలిగడ్డ శ్రీభ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి ఆలయం, కె.కొత్తపాలెం శ్రీదుర్గాకోటేశ్వరస్వామి ఆలయాల్ల అమ్మవారికి విశేషాలంకరణ చేసి భక్తులు కుంకుమార్చనలు నిర్వహించారు. వెంకటాపురంలో ఏర్పాటు చేసిన అమ్మవారికి భవానీ మాలధారులు ప్రత్యేక పూజలు చేశారు.

**అవనిగడ్డ** : అవనిగడ్డలో లంకమ్మవారు, రాజరాజేశ్వరీ దేవి మహిషాసురమర్ధిని అలంకారంలో భక్తులకు దర్శనమివ్వగా, పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని విశేష పూజలు నిర్వహించారు.

**నాగాయలంక:** గణపేశ్వరంలోని దుర్గా గణపేశ్వరస్వామి ఆలయంలోమహిషాసురమర్తినిగా, కన్యకా పరమేశ్వరీ అమ్మవారి ఆలయంలో వాసవీ మాత దుర్గాదేవిగా, పార్వతీ మహిషాసురమర్థినిగా భక్తులకు దర్శనమిచ్చారు. నాగాయలంకలోని కనకదుర్గమ్మ ఆలయంలో అమ్మవారు మహిషాసురమర్థిని దేవిగా దర్శనమిచ్చారు.

**చల్లపల్లి** : చల్లపల్లి, రామానగరం, లక్ష్మీపురం, మాజేరు, మంగళాపురం, నడకుదురు తదితర గ్రామాల్లోని ఆలయాలు, పందిళ్లలో అమ్మవారికి విశేషపూజలు చేస్తున్నారు. చల్లపల్లి రాజ్యలక్ష్మి బజారులో ముత్యాల చంటి ఆధ్వర్యంలో భక్తులకు అన్నసమారాధన జరిగింది.

**గూడూరు** : గూడూరు గంగా పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో అమ్మవారు మహిషాసుమర్ధనిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఏర్పాట్లను ఆలయ ఈవో సమ్మెట ఆంజనేయస్వామి పర్యవేక్షించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మచిలీపట్నం టౌన్ : ఈడేపల్లి శక్తిగుడి, బుట్టాయిపేట దత్తాశ్రమం, భాస్కరపురం త్రిశక్తిపీఠం, గొడుగుపేట శాంతామల్లేశ్వర స్వామి, బచ్చుపేట మల్లేశ్వర స్వామి, కోనేరుసెంటర్ కన్యకా పరమేశ్వరీ దేవి ఆలయం, రాబర్ట్సన్‌పేట రామలింగేశ్వర స్వామి, హిందూ హైస్కూల్‌లోని సరస్వతీ దేవి ఆలయం, రేవతీ సెంటర్‌లోని గంగానమ్మ ఆలయం, రుస్తుంబాద శివాలయాల్లో బుధవారం అమ్మవారు మహిసాసురమర్ధనిగా భక్తులకు దర్శనమిచ్చారు. బందరుకోట రామాలయం, కన్యకా పరమేశ్వరీ దేవి ఆలయాల్లో మంత్రి కొల్లు రవీంద్ర ప్రత్యేక పూజలు చేశారు.

## ఆకట్టుకున్న బతుకమ్మ వేడుకలు



బతుకమ్మ ఆడుతున్న బుద్ధప్రసాద్ కుటుంబసభ్యులు

**అవనిగడ్డ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి):** దసరా ఉత్సవాల్లో భాగంగా గ్రామీణ యువజన వికాస సమితి ఆధ్వర్యంలో అవనిగడ్డ గాంధీక్షేత్రంలో నిర్వహించిన వంట పోటీల్లో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని వివిధ రకాల పిండి వంటలతో అలరించారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సతీమణి మండలి విజయలక్ష్మి, కుమార్తె శీలం కృష్ణప్రభ పోటీలను ప్రారంభించారు. మహిళలు సాంప్రదాయ వంటలైన గారెలు, బూరెలు, తెలుగింటి వంటలు తయారు చేశారు. పోటీల్లో ప్రథమ బహుమతి మల్లేశ్వరికి (రూ.7500) నగదు బహుమతి అందజేశారు. ద్వితీయ ఆకుల నాగలక్ష్మి, తృతీయ పసుపులేటి నాగలక్ష్మిలకు వరుసగా, రూ.5 వేలు, రూ.2500 అందజేశారు. ఎమ్మెల్యే సతీమణి విజేతలకు బహుమతులు అందజేశారు.

**ఆకట్టుకున్న బతుకమ్మ**

గాంధీక్షేత్రంలో మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ నేతృత్వంలో నిర్వహించిన బతుకమ్మ విశేషంగా ఆకట్టుకుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మహిళలు బతుకమ్మకు పూజలు చేసి పాటలు పాడి సందడి చేశారు. కార్యక్రమంలో మండలి వెంకట్రామ్, కూటమి నేత శీలం అశ్విన్ కుమార్, టీడీపీ, జనసేననేతలు తలశిల స్వర్ణలత, బోలెం నాగమణి, పైడిపాముల కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.



వంటలు వండుతున్న మహిళలు

## కొత్త పింఛన్ల పంపిణీ

మచిలీపట్నం టౌన్: జిల్లాలో 501 మందికి కొత్తగా స్పౌజ్ పింఛన్లు మంజూరు చేసినట్లు ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు అన్నారు. పరాసుపేట సెంటర్‌లో బుధవారం కొత్తగా మంజూరయిన పింఛన్లు, కొనకళ్ల బుల్లయ్య, కోస్తా మురళీకృష్ణ పంపిణీ చేశారు.